ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 04, అక్టోబర్ 2022 16 పేజీలు

వివరాలు లోపలి పేజీల్లో

పూడమి తల్లికి పూలమాల

అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

మహిళలతో నిండిన మైదానాలు

పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు



# వెళ్లి రావమ్మా.. మళ్లీ రావమ్మా..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటల తో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు సోమవారం కావటంతో పెద్ద ఎత్తున పూలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. రోజంతా ఉపవాసంతో పూలను పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.







## కిమ్స్ ఆసుపత్రిలో.. భారీ అగ్ని ప్రమాదం

- తృటిలో తప్పిన పెనుప్రమాదం
- భయాందోళనకు గురైన రోగులు, సిబ్బంది
- ఆందోళనలో రోగుల బంధువులు
- సకాలంలో స్పందించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలంలో చర్ల రోడ్డులో ఇటీవల కాలంలో నూతనంగా ప్రారంభించిన కిమ్స్ కార్పొరేట్ ఆసుపత్రి నందు సోమవారం సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం సంబవించింది. కిమ్స్ ఆసుపత్రి నందు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న సిటి స్కాన్ నందు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన సిబ్బంది స్థానిక పోలీసు, అగ్నిమాపక శాఖలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఇరు శాఖల సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

2వ పేజీలో...

16లో...

## కలెక్టర్‌కు ఘన సన్మానం



## మాయల మణప్పురం



పూర్తి విచారణ చేసి న్యాయం చేయండి సార్ : చెన్నబోయిన లోకేష్, పాండురంగాపురం

- ఫైనాన్స్ పేరుతో వేధింపులు
- లోన్ ఇవ్వకుండానే ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు
- ఈఎంఐల పేరుతో పీడిస్తున్న వైనం
- లోన్ అమౌంట్ రాకపోయినా ఈఎంఐ కట్టాల్సిందే..
- ప్రైవేట్ బ్యాంకు అధికారుల హైడ్రామా
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

కొత్తగూడెం/పాల్వంచ రూరల్, ప్రభాతవార్త: "మీకు పెట్టుబడులకు డబ్బులు లేవని చింతిస్తున్నారా.. లోన్ కావాలంటే మమ్మల్ని సంప్రదించండి. ఎలాంటి ప్రూఫ్స్ లేకపోయినా మీకు లోన్ ఇస్తాం.. రండి మా బ్రాంచిని సందర్శించండి... మీకు అన్ని విధాలుగా భరోసాను కల్పిస్తాం... ప్రతీ నెలా కిస్తీలు కట్టుకొని మీరు కూడా ఆర్థికంగా ఎదగండి..." అంటూ



2 లో..

# కిమ్స్ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆసుపత్రిలో ఉన్నటువంటి సుమారు 10 మంది రోగులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం. అదేవిదంగా ఒక పేషెంట్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించినట్లు సమాచారం. ఆసుపత్రుల్లో విధుల్లో ఉన్న సిబ్బందిని బయటకు తరలించి ఎటువంటి ప్రాణనష్టం సంబవించకుండా నివారించడంలో అధికారులు,ఆసుపత్రి యాజమాన్యం సఫలమయ్యారు.

**–తృటిలో తప్పిన పెనుప్రమాదం**

భద్రాచలంలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో మొట్టమొదటిసారిగా ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగిందన్న వార్త జిల్లా వ్యాప్తంగా ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఆసుపత్రి నందు గ్రౌండ్‌ఫ్లోర్ నుండి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పై అంతస్తుల్లో, వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఏమి జరుగుతుందో తెలియక ప్రాణభయంతో తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సకాలంలో సిబ్బంది, అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి మంటలను అదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఆసుపత్రిలో సంబవించిన అగ్నిప్రమాదాన్ని చూస్తే భారీస్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం జరిగవచ్చు అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తించాయి. సకాలంలో రోగులను సిబ్బందిని బయటకు తరలించడం కారణంగా ప్రాణాపాయం నుండి కాపాడడం జరిగింది. అయితే ఈ సంఘటనలో తమ కుటుంబసభ్యులకు ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరూ దీనికి బాధ్యులు అని రోగుల యొక్క బంధువులు ఆందోళనకు దిగిన సంఘటన చోటుచేసుకుంది. సిబ్బంది నిర్లక్ష్యం వలనే షార్ట్‌సర్క్యూట్ జరిగిందని, ఎప్పటికప్పుడు ఆసుపత్రి స్థితిగతులను పరిశీలించి దేవాలయంగా భావించి వచ్చే రోగులకు నమ్మకం, భద్రత కల్పించాల్సిన ఆసుపత్రి యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, వీటికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి సంఘటన అన్ని వసతులతోను, అనుమతులతోను నిర్వహిస్తున్న ఆసుపత్రిలోనే చోటుచేసుకుంటే ప్రాణనష్టం కాపాడగలిగారు. కానీ ఇటీవల పట్టణంలో అనేక వ్యాపారసంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఎటువంటి అనుమతులు లేకుండా, అగ్నిమాపక నిబంధనలను పాటించకుండా ఇరుకుగదులతో, ఒకే ద్వారంతో నిర్మిస్తున్నారు. ఇటువంటి వాటిల్లో అనుకోని సంఘటనలు సంబవిస్తే పరిస్థితి ఏంటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా అగ్నిమాపక శాఖ, పంచాయతీ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రజాసంబంధిత భవనాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**–సకాలంలో స్పందించిన పోలీసు, అగ్నిమాపక శాఖల సిబ్బంది**

కిమ్స్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం సంబవించిందని సమాచారం అందుకున్న క్షణాలలో ఇటు పోలీసు, అటు అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని ఎవరికి వారు విధుల్లో నిమగ్నమై ప్రాణరక్షణే ధ్యేయంగా పనిచేసి ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కీలకభూమిక పాత్ర పోషించారు. జరిగిన సంఘటన పట్ల శాఖల పనితీరును భద్రాద్రి ప్రజలు ప్రశంసనలతో ముంచెత్తారు.

**–జరిగిన సంఘటనపై ప్రభాతవార్త అగ్నిమాపక శాఖ అధికారిని వివరణ కోరగా**

సోమవారం కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంపై స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి (ఎస్ఎఫ్‌వో) జీ.శ్రీనివాస్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ... ఆసుపత్రి గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన సిటీస్కాన్ షార్ట్‌సర్క్యూట్ వలన ప్రమాదానికి గురైందని, దీని వలన తీవ్రమైన పొగ బిల్డింగ్ మొత్తాన్ని కమ్మేసిందని, దీనిని అదుపు చేయడానికి మా సిబ్బంది సుమారు 20 నిమిషాల పాటు కష్టపడి పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. వారి ప్రాథమిక అంచనా ప్రకారం రూ.6 నుండి రూ.8లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నామని, అయితే సిటీస్కాన్‌కు సంబందించిన నిపుణులు వచ్చి పరిశీలించిన తరువాత ఖచ్చితంగా నష్టమెంత అనేది అంచనా వేయగలుగుతామని తెలియజేశారు.

ఈ సంఘటనను నివారించడంలో స్థానిక సీ.ఐ ఆధ్వర్యంలో టౌన్ పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, అగ్నిమాపక అధికారి (ఎస్ఎఫ్‌వో) శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది గోవిందు, నాగేశ్వరరావు, శివాజీ, కుమారస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాయల మణప్పురం

మాయమాటలు చెప్పే ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకులు మొదట్లో మంచిగానే ఉన్నా తరువాత వారి అసలు రంగు చూపిస్తారు. అలాంటి కోవకు చెందిందే.. ఈ 'మణప్పురం' ఫైనాన్స్ బ్యాంకు.

మీ ఇంట్లో నగలు ఉన్నాయా అయితే తక్కువ వడ్డీకే మీకు రుణాలు ఇస్తామంటూ టీవీల్లో ప్రముఖ సినీ యాక్టర్లు ఇచ్చే యాడ్‌లను చూసి జనం కుప్పలు తెప్పలుగా వెళ్లి మరీ మోసపోతున్నారు. అయితే జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనే ఒకటి జరిగింది. లోన్ ఇవ్వకుండానే మీ పేరున లోన్ వచ్చిందని.. ప్రతీ నెలా కిస్తీలు కట్టాలని.. లేకపోతే మీ వాహనం ఎత్తుకెళ్తామని బెదిరిస్తున్నారు. అసలు మాకు లోన్ రాలేదో బాబోయ్ అని చెప్పినా వినిపించుకోవడం లేదు... మీ పేరు మీద లోన్ మంజూరైంది... కాబట్టి మీరు ఖచ్చితంగా ఈఎంఐ కట్టాల్సిందే అంటూ వాదిస్తున్నారు. దీంతో బాధితులు మరింత ఆందోళన చెందుతున్నారు.

వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపధ్యంలో 'వామ్మో మణప్పురం' అంటూ బెంబేలెత్తి పోతున్నారు. అసలు కనీవినీ ఎరుగని రీతిలో వాస్తవాలు బయటికి వస్తున్నాయి. మణప్పురం బాధితులు ఒక్కొక్కరుగా బయట పడుతున్నారు. ప్రైవేట్ బ్యాంకులు ప్రత్యేక టార్గెట్‌గా చేసుకొని అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. రుణాల కోసం వెళ్తే చాలు వారు జీవితకాలమంతా కట్టినా సరిపోనంత భారాన్ని వారి నెత్తిపై వేస్తున్నారు. పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన చెన్నబోయిన లోకేష్ తాను జేసీబీ కొనుగోలు చేసి దానిపై రుణం తీసుకోగా డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు చెప్తూ... వేరే వ్యక్తి అకౌంట్‌కి మీ డబ్బులు వెళ్లిపోయాయని బుకాయిస్తూ ఈఎంఐలు కట్టాలని వేధిస్తున్నారు. కట్టకపోవడంతో వాహనాన్ని తీసుకెళ్లి మరీ బెదిరింపులకు గురి చేస్తున్నారు. అసలు అవసరం ఏదైనా కానీ ఒక్కసారి మణప్పురం బ్యాంకులో అడుగు పెడితే చాలు జలగల్లా పట్టి పీడిస్తున్నారు.

**– లోన్ ఇవ్వకుండానే ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు...**

పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తి తన ఆవేదనను 'వార్తా' విలేఖరి ఎదుట వెలిబుచ్చాడు... అతని మాటల్లోనే... నేను ఇల్లు కట్టుకోవడానికి, నా పెళ్లికి పనికివస్తాయని ఖమ్మంలోని బ్రాంచ్‌లో రూ.1.50 లక్షలు పెండింగ్ బ్యాలెన్స్ ఉంటే అది కట్టి ఎన్‌వోసీ తెచ్చుకున్నాను. అయితే నాలుగు సంవత్సరాల నుంచి దగ్గరుండి చేయిస్తానని చెప్పి ఇద్దరు వ్యక్తులు వీరయ్య, రాజశేఖర్‌లు నన్ను మణప్పురంకు తీసుకెళ్లారు. వారు కూడా అక్కడే పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నెల 5వ తేదీన ఈ ఇద్దరు మా ఇంటికి వచ్చారు. పెళ్లి హడావుడిలో ఉన్నాం అని చెప్పినా వినకుండా మాట్లాడతామని చెప్పి కేవలం సంతకాలు చేయమని అడిగారు... ఆ సమయంలో ఒక పేపర్ మీద సకినాల వెంకన్న గారి నుంచి మీకు బండి అమ్మినట్లు రాశారు. అదే పేపర్ మీద నేను సంతకం చేశాను. ఇదే మ్యాటర్‌ను టైపింగ్‌లో వంద రూపాయల బాండ్ పేపర్‌పైన రాస్తామని చెప్పి ఖాళీ బాండ్ పేపర్‌పైన నాతో సంతకం చేయించుకున్నారు. ఫిబ్రవరి 5వ తేదీన వెంకన్న నాకు అమ్మినట్లు రాశారు.. కానీ ఇంకో పేపర్‌పైన అసలు ఆ వ్యక్తి ఎవరో మాకు తెలియదు.. కానీ ఆంజనేయులు నాకు బండి అమ్మినట్లు బాండ్‌పేపర్ రెడీ చేశారు. ఇదంతా అయిన తరువాత ఎలాంటి ఫోన్ రాలేదు... మెస్సేజ్ రాలేదు... లోన్ అమౌంట్ ఎంత అనేది కూడా రాలేదు. అయితే మాకు లోన్ ఎంత వస్తుందని అడిగితే సుమారు రూ.16 లక్షలు వరకు వస్తుందని చెప్పారు. వాళ్లు వెళ్లిపోయిన తరువాత నాలుగు రోజుల తరువాత ఫోన్ చేసి మీకు లోన్ వస్తుందని చెప్పారు. అన్ని నాకు సంబంధించిన కాగితాలే ఇచ్చాను. నా బ్యాంక్ అకౌంట్, నా ఆధార్ కార్డు, అన్ని పత్రాలు ఇచ్చాను. అయినా కానీ వారు తప్పించుకోవడానికి మాత్రం మా నాన్న గారికి ఫోన్ చేశామని, ఆయన చెప్పడం వల్లనే వేరే వ్యక్తి అకౌంట్‌కి డబ్బులు పంపించామని చెప్పారు. వారి దగ్గర నా ఫోన్ నంబర్ ఉంటే మా నాన్నకు ఎలా ఫోన్ చేస్తారని అడిగితే వారు ఏదో చెప్పారు. నా పేరు మీద వచ్చిన లోన్ వేరే వాడికి ఎలా ఇచ్చారని అడిగాను. పెళ్లి అయిన తరువాత 20 రోజుల వరకు నేను స్థానికంగా లేను. ఆ తరువాత నాకు ఫోన్ చేసి ఈ విషయం చెప్పారు... మీకు లోన్ వచ్చింది... మీ పాత ఓనర్ అకౌంట్‌కి పంపించాం అన్నారు. అయితే పాత ఓనర్ అంటే మా మావయ్యగారే కదా అనుకొని సరే అన్నాను... మా మావయ్యకు ఫోన్ చేస్తే నాకు ఎలాంటి డబ్బులు రాలేదని చెప్పాడు. దీంతో నేను అవాక్కయ్యాను. వెంటనే నేను బ్యాంకు అధికారులకు ఫోన్ చేశాను. అయితే వారు వేరే వ్యక్తి అకౌంట్‌కి డబ్బులు పంపించాం... మీరే తీసుకోండని సమాధానం ఇచ్చారు... ఇలా ఎందుకు చేశారంటే... మీరు మొదటి ఈఎంఐ కట్టండి... ఖచ్చితంగా మీ డబ్బులు మీకు వస్తాయని చెప్పారు. దీంతో ఆ తరువాత నెల 11న మొదటి ఈఎంఐ రూ.44,700 అన్నారు. హడావుడిగా నేను ఈఎంఐ కట్టాను. మూడు రోజుల తరువాత బ్యాంకు సిబ్బంది వచ్చి ఆంజనేయులు అనే వ్యక్తి లోన్ అమౌంట్ తీసుకెళ్లారు. రీసెంట్‌గా ఒక వ్యక్తి కూడా ఈ విషయం విని హార్ట్‌ఎటాక్ వచ్చి చనిపోయాడు. ఆయన లాగా మీరు కూడా ఏమైనా చేసుకుంటారేమో అని వచ్చాం. హైదరాబాద్, వైజాగ్, కొత్తగూడెం మేనేజర్లు అంటూ నలుగురైదురు వచ్చి మాట్లాడారు. నేను గొడవ చేశాను. రెండో ఈఎంఐ కట్టనని చెప్పాను. నా డబ్బులు నాకు వచ్చిన తరువాతనే బండి తెచ్చుకుంటానని గొడవ చేశాను. లేదు మీ డబ్బులు మీకు వస్తాయి.. ఎటూ పోవూ... మేం కేసు పెడుతున్నాం... మీ తరపు నుంచి కేసు పెట్టండి.. మీ డబ్బులు ఎటూ పోవు... మీరు కిస్తీలు కట్టుకోండి.. లేకపోతే బండి తీసుకెళ్తారు.. మీకు నమ్మకం రావాలంటే మా కంపెనీ తరపున రూ.20 వేలు కడతారు.. మీ తరపున రూ.24 వేలు కట్టండి అని చెప్పారు. నా ఫైల్ చేసిన వీరయ్య, రాజశేఖర్‌లు ఈ డబ్బులు కట్టారు. నేను కట్టను బండి తీసుకెళ్లండని చెప్పాను. మూడో నెల, నాలుగో నెల కట్టిన తరువాత డబ్బులు ఇవ్వమని అడిగాను. రిజిస్ట్రేషన్ సమయంలో పాత కాగితాలు అన్ని ఇచ్చేశాను. నాకు లోన్ చేస్తే రశీదు కూడా ఇవ్వలేదు అని అడిగితే నాలుగు రోజుల క్రితం నాకు ఇచ్చారు. అసలు ఎందుకు ఇలా చేస్తున్నారని అడిగాను. గత నెల 13వ తేదీన ఎస్పైకి ఫిర్యాదు చేశాను. రెండు సార్లు డీఎస్పీకి ఫిర్యాదు చేశాను. డబ్బుల గురించి అడగలేదు. డబ్బులు పడ్డాయన్న రోజు నుంచి అసలు ఆంజనేయులు అనే వ్యక్తి లేడు. మేం కట్టమని పంచాయతీ చేస్తే మీరు లీగల్‌గా వెళ్లండి అని చెప్పారు. బ్యాంకుకు సంబంధించిన వారు స్టేషన్‌కు వచ్చారు. డబ్బులు ఇవ్వకుండా ఇచ్చామని చెప్తే ఎలా కేసుపెడతామని ఎస్సై చెప్పడంతో వారు వెనుదిరిగారు. నా డ్రైవర్‌ను కొట్టికారులో వేసుకొని నా జేసీబీని లాక్కెళ్లారు. మాకు అన్ని రూల్స్ ఉంటాయి... మీకు చెప్పాల్సిన అవసరం లేదు... మీకు కిస్తీలు కట్టాలని దబాయిస్తున్నారు. నేను కట్టిన డబ్బులు నాకు ఇవ్వాలని అడిగాను. జప్తు చేసేటప్పుడు ఏదైనా రశీదు ఇవ్వాలిగా అని అడిగితే మాకు అవేమి వర్తించవు అని చెప్పున్నారు.

**– అసలు 'ఆంజనేయులు' ఎవడు..?**

ఈ మోసంలో అసలు ఆంజనేయులు అనే వ్యక్తి ఎక్కడి నుంచి వచ్చాడు... అతని వద్ద ఎలాంటి బండి కొనకపోయినా ఆంజనేయులు అనే వ్యక్తి అకౌంట్‌లోకి మీ డబ్బులు వెళ్లాయని బ్యాంకు అధికారులు చెప్తున్న సమాధానాలు వింటే ఇదేదో మాయాజాలం లాగానే అనిపిస్తోంది కదూ. అసలు లోన్‌కి అప్లై చేసుకున్న వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా వేరే వ్యక్తి అకౌంట్‌కి డబ్బులు ఎలా పంపిస్తారు.? అయినా డబ్బులు పంపించేటప్పుడు ఎవరి అకౌంట్ ఉంటే వారికి ఫోన్ చేసి మీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నామని కన్ఫర్మేషన్ కోసమైనా ఫోన్ చేయాలి... అలా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఏకంగా ఆంజనేయులు అనే వ్యక్తి అకౌంట్‌లోకి ఎలా డబ్బులు వేస్తారు... ఇలా ఓ పది మంది వరకు జరిగినప్పుడు ఒకే వ్యక్తి ఖాతాలోకి డబ్బులు ఎలా జమ చేస్తారు... ఇదంతా వింటుంటే కొత్తరకం మోసానికి తెరలేపుతున్నారనే అనిపిస్తోంది. ఒకరికి ఇలా జరిగిందంటే ఏదో పొరపాటుగా అయిందని అనుకోవచ్చు... కానీ ఈ సంఘటన ఓ పది మంది వరకు జరిగినప్పుడైనా బ్యాంకు సిబ్బంది ఎందుకు అప్రమత్తం కాలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేవలం జనాలను మోసం చేయడానికే ఇలా ప్రైవేట్ బ్యాంకులను ఏర్పాటు చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

**– పూర్తి విచారణ చేసి న్యాయం చేయండి సార్: చెన్నబోయిన లోకేష్, పాండురంగాపురం**

సార్ నేను లోన్ తీసుకోకపోయినా నాకు లోన్ ఇచ్చినట్లు చెప్తున్నారు. అసలు ఆంజనేయులు అనే వ్యక్తి ఎవరో కూడా తెలియదు. అతని ఖాతాలో డబ్బులు ఎలా జమ చేస్తారు. నన్ను అడగకుండానే అతనికి డబ్బులు ఎలా పంపిస్తారు. వేల రూపాయలు అనుకుంటే ఏమైనా అనుకోవచ్చు... కానీ ఇది లక్షల్లో వ్యవహారం. నేను డబ్బులు తీసుకోకపోయినా నాలుగు కిస్తీలు వరకు కట్టాను. లోన్ వస్తుందని అనుకున్న నాకు మొండి చేయి చూపించారు. బ్యాంకు సిబ్బంది చేసిన తప్పుని నాపై రుద్దాలని అనుకుంటున్నారు. నేను లోన్ తీసుకోకుండా ప్రతీ నెలా ఈఎంఐ ఎలా కట్టాలి. నా పేరు మీద లోన్ మంజూరు చేసి ఎవడో ముక్కుమొహం తెలియని వ్యక్తి ఖాతాలో డబ్బులు చేసి చావు కబురు చల్లగా చెప్పినట్లు నా వద్దకు వచ్చి మీ పేరు మీద ఉన్న లోన్ వేరే వ్యక్తికి పంపించామని చెప్తున్నారు. నా ఖాతాలో ఉన్న డబ్బులు డ్రా చేశారంటే అది నా తప్పిదమే అనుకోవచ్చు... కానీ నాకు రాకుండా వేరే వ్యక్తి ఖాతాలోకి ఎలా పంపిస్తారు. అన్ని ఆధారాలు నావే ఇచ్చాను.. అకౌంట్ కూడా నా పేరు మీదనే ఉంది. అయినా నా అకౌంట్‌లోకి డబ్బులు రాకుండా వేరే వాళ్లకు ఎలా పంపిస్తారు. నాకు న్యాయం చేయండి.. పోలీసులకు ఫిర్యాదు చేశాను. ఇలా ఎంత మందిని మోసం చేస్తారు. ఇలాంటి ప్రైవేట్ బ్యాంకులకు అనుమతిఇవ్వకూడదు.

# గ్రీన్‌బెల్ట్ కాజేసేందుకు కుట్ర

**అశ్వారావుపేటలో ఓ వ్యాపారి కుప్పిగంతులు**

**తమ భూములకు దారిలేక నానా తంటాలు**

**తక్షణం పంచాయతీ పెన్సింగ్ వేయాలి**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట గ్రామ పంచాయతీకి.., ఓ కోతమిల్లు యజమాని నుంచి ఇదివరలో సమకూరిన "గ్రీన్‌బెల్ట్" ని కాజేసేందుకు కుట్రలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ వ్యాపారికి ఈ పంచాయతీ స్థలానికి వెనుకన కొంత భూమి ఉన్నది. అందులో ప్రస్తుతం వెంచర్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐతే ప్రధాన రహదారికి చేరడానికి ఈ ప్రతిపాదిక రియలెస్టేట్ భూమికి వెసులుబాటు లేదు. దీంతో సదరు భూయజమానులు ఏం చేయాలో తోచక.,గ్రామ ప్రజల ఆస్తిమీద కన్నేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీన్ని మింగేస్తే ఇంచక్కా 40 అడుగుల అప్రోచ్ వచ్చేస్తుంది. ఇది అసలు కథ. కోతమిల్లు యజమాని నుంచి పంచాయతీకి ఈ స్థలం దఖలయి ఏళ్ళు గడిచిపోయిన పరిస్థితుల్లో...,అసలిక్కడ గ్రీన్‌బెల్ట్ అనేది ఒకటున్నదనే విషయాన్ని అందరూ మరచిపోయారు. దీన్ని అవకాశంగా తీసుకున్న ఆ వ్యక్తులు ఎలాగైనా కబ్జాచేసి..,తమ ఇళ్ళస్థలాల వ్యాపారానికి రాజమార్గంలా వాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తున్నది. నిజంగా ఇది సాధ్యపడితే ఆ వెంచర్‌కి రూ.కోట్లు పలుకుతాయి. ప్రజల ఆస్థిని వాడుకుని సొంత వ్యాపారాలు సాగించుకునేందుకు కొందరు పెద్దల సాయాన్ని కూడా కోరుతున్నారట. పంచాయతీవారు తక్షణం తమ భూమికి కంచె వేయకపోతే..,నిలువునా మింగేస్తారు సుమా.

# రూ.9 లక్షల 40 వేల సొత్తు రికవరీ చేసిన పోలీసులు





*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:* జిల్లాకేంద్రమైన కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన షేక్ ఇర్ఫాన్ అలియాస్ చోటు అనే వ్యక్తి చోరీలకు పాల్పడుతున్నాడని, అతని వద్ద నుంచి ఇప్పటి వరకు రూ.9.44లక్షల సొత్తు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 2012వ సంవత్సరంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగరాజు ఆస్పత్రిలో మొబైల్ చోరీ చేసి బాల నేరస్తుడిగా ఖమ్మంలోని చిల్డ్రన్ హోంలో గడిపాడని, బయటకు వచ్చినతర్వాత మరలా త్రీటౌన్ పరిధిలో పలు ఆస్పత్రుల్లో మొబైల్స్ చోరీలు చేశాడని అన్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళాలు వేసిన ఇళ్లనుటార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. పలుచోట్ల చోరీలు చేసిన సొత్తును విజయ్ అనే వ్యక్తికి ఇవ్వగా, అతను భద్రాచలంలోని ముతూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి తిరిగి వీరికి నగదును ఇచ్చేవాడని అన్నారు. ఎన్నో రోజులుగా పోలీసులు గాలిస్తుండగా కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వేస్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇర్ఫాన్, అజీమ్‌లు పోలీసులను చూసి కంగారుపడి పారిపోతుండగా వారిని వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. విచారించగా అసలు విషయం బయటపడింది. అయితే తాను ఇప్పటి వరకు 78 గ్రాముల బంగారు ఆభరణాలు, 200 గ్రాముల వెండి ఆభరణాలు, 3 మొబైల్ ఫోన్‌లు, రూ.50 వేలు నగదును చోరీ చేసినట్లు చెప్పగా అతని వద్ద నుంచి వాటిని స్వాధీనపర్చుకున్నారు. మొత్తం సొత్తు రూ.13 లక్షలు కాగా ఇప్పటి వరకు రూ.9.44లక్షల సొమ్మును రికవరీ చేసినట్లు చెప్పారు. అతన్ని జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# మద్దులపల్లిలో బతుకమ్మ సంబరాలు



*ఖమ్మం రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:* ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి పూజలు నిర్వహించారు. ఆట పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ కోలాటాలు, చప్పట్లు, తాళాలలో ఉత్సాహాన్ని నింపారు. సంప్రదాయమైన వస్త్రాలతో బతుకమ్మను సమీపంలోని మద్దులపల్లి కాలువ వద్ద నిమజ్జనం చేసి పోయి రా గౌరమ్మ..మళ్లీ రావమ్మ అంటూ సాగనంపిన సన్నివేశాలు సమిష్టితత్వాన్ని ప్రతిబింబిపచేశాయి. నిమజ్జనం అనంతరం తమ వెంట తీసుకొని వచ్చిన సద్దులను ఒకరినొకరు పంచుకొని తింటూ ఐక్యతను, స్నేహ భావాన్ని చాటుకున్నారు. ఈ బతుకమ్మ సంబరాలలో గ్రామ దీపిక సప్పిడి సుగుణ, తుమాటి నాగమణి, కొప్పుల యశోద, తుమాటి సుగుణ, సప్పిడి రమాదేవి, గుడిబండ్ల సంతోషమ్మ, తుమాటి సీతమ్మ, తుమాటి ఆదిలక్ష్మి, సావిత్రమ్మ, నర్సమ్మ, మాణిక్యం పాల్గొన్నారు.

# ఇలా పట్టుకొని-అలా వదిలేశారు



*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :* అటవీశాఖాధికారులకు ఈ మధ్య కాలంలో దాడులు అంతగా లేక ఎదురుచూస్తున్న సమయంలో గుర్రాలచెర్వు గ్రామం మీదుగా అచ్చుతాపురం రోడ్ నుండి కలప మంచం వేసుకొస్తున్న సమాచారాన్ని అటవీశాఖాధికారులకు కొందరు సమాచారం ఇవ్వగా సిబ్బంది రంగంలోకి దిగారు. పట్టుకున్న ఆటోను దమ్మపేట ఫారెస్ట్ కార్యాలయనికి తీసుకువచ్చి మరలా అతి కొద్ది సమయంలోనే తిరిగి పంపించారనే విషయంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి సమయంలో ట్రాలీ ఆటోలో మంచంపై పరదాలు కప్పుకొని వస్తున్న ఓ ఆటోను ఫారెస్ట్ గార్డులు వెంబడించారు. అతి వేగంగా వారినుండి కాపాడుకునే సమయంలో ఆటో ట్రాలీ అర్బన్‌కాలనీ చివరిలో ఉన్న చెరువు బురదలో కూరుకుపోయింది. జెసిబి సహాయంతో ఆటోను బయటకు తీసే క్రమంలో విషయం బయటపడింది. స్థానికులు అటవీశాఖాధికారులకు సమాచారం ఇవ్వగా కార్యాలయానికి తీసుకువెళ్ళారు. అక్కడ ఏమి జరిగి ఉంటుందో తెలియదని పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ, అర్ధ గంటలోపే మరలా ఆటోతో సహా బయటకు రావడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అటవీశాఖాధికారి ఇంచార్జి రేంజర్ ను వివరణ కోరగా , ఆటోను పట్టుకొని కార్యాలయానికి తీసుకువచ్చిన సంగతి విదితమే అన్నారు. మరి ఆటో మరియు మంచం పై కేసు చేశారా అంటే లేదు, వాటికి బిల్లులు ఉన్నాయి, వాటిని రాజమండ్రి నుండి ఓ షాపులో కొనుగోలు చేసుకొని వస్తున్నారని సమాధానం ఇచ్చారు. వేబిల్లులపై సరైన రూట్ పర్మిషన్ ప్రకారం నమోదు చేసి ఉండకపోతే వాస్తవంగా కొనుగోలు చేసిన వస్తువులకైనా అదికారికంగా కేసులు పెట్టే అవకాశం ఉంటుంది కదా.. అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పిన బతుకమ్మ ఉత్సవాలు



*కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:* ప్రకృతి పూలతో సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్దలతో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పటం జరిగిందని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవిఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి అన్నారు. మద్దులపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రకృతి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మకు పూజలు కూడా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలకు పోటీలను కూడా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులసం జయమ్మ, ఉప సర్పంచ్ అంబటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, పంచాయితీ పాలకవర్గ సభ్యులు సామ మోహన్‌రెడ్డి, మహిళలు, గ్రామస్తులు, యువజనులు విరివిగా పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

*సత్తుపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:* గత 30 ఏళ్లగా పోడు కొట్టుకొని సాగు చేస్తున్న గిరిజనులకు ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోడు సాగుదారులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి ఆర్డీఓ సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందచేశారు..ఆదినారాయణ మాట్లాడుతూ గత 30 ఏళ్లగా చెరుకుపల్లి ప్రాంతంలోని తురకలగూడెం గ్రామంలో గిరిజనులు పోడు కొట్టి సాగు చేస్తున్నారని, అట్టి భూములను ఫారెస్టు ధికారులు దౌర్జన్యంగా లాక్కొని గిరిజనులపై అక్రమంగా కసులు పెట్టారని ఆరోపించారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజనుడికి పట్టాలిచ్చి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓ వైపు పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని సీఎం కేసీఆర్ చెబుతుంటే ఫారెస్టు అధికారులు మాత్రం పోడు సాగుదారులపై అత్యుత్సాహం చూయిస్తున్నారని మండి పడ్డారు. గిరిజనులకు పోడు హక్కు పనరతాలు వెంటనే ఇవ్వాలని, అక్రమ కేసులు కొట్టి వేయాలని లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు కేశవరావు, మడకం చలపతిరావు, బీమ్ రావు, రాజు, భద్రి, వెంకటేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బోదులబండలో మూడు విద్యుత్ మోటార్‌లు చోరీ



*నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:* బోదులబండ గ్రామంలోని ముగ్గురు రైతులకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్‌లు చోరీకి గురైనాయి. ఈ మేరకు భాదిత రైతులు సోమవారం నేలకొండపలి ్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. బోదులబండ గ్రామంకు చెందిన అనంత రవి, జాన్‌మియా, శంషుద్దీన్ అనే రైతులకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్‌లను ఆదివారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకుపోయారని భాదిత రైతులు ఆవేదన చెందుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి తెచ్చి పొలంలో ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ విద్యుత్ మోటార్‌లు చోరీకి గురి కావడం పట్ల వారు ఆంధోళన చెందున్నారు. తక్షణమే పోలీసులు తగిన చర్యలు చేపట్టి తమకు న్యాయం చెయ్యాలని భాదిత రైతులు కోరుతున్నారు.

## పురుగుమందు సేవించి యువకుడు మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని చింతగుప్ప గ్రామానికి చెందిన కణితి హరికృష్ణ (18) అనే యువకుడు పురుగు మందు సేవించి సోమవారం మృతిచెందాడు. మృతుని తండ్రి సత్యం పోలీసుస్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. తన రెండవ కుమారుడు హరికృష్ణ ఏ పనిచేయకుండా ఖాళీగా తిరుగుతుండడంతో వ్యవసాయ చేయమని మందలించామని, ఆదివారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్ళి గుర్తుతెలియని పురుగుమందు సేవించి రాత్రి సమయంలో ఇంటిముందు అపస్మారక స్థితిలో పడి ఉన్న హరికృష్ణను గమనించి చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆసుపత్రిలో వైద్యులు చికిత్సలు నిర్వహిస్తుండగా మృతిచెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుని తండ్రి సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లో వైర్లు, ఆయిల్ చోరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని చెరుపల్లి, కొత్తపల్లి, కమలాపురం గ్రామాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లలో ఉన్న వైర్లు, ఆయిల్ దొంగలించబడ్డాయని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని దుండగులు దిమ్మలపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో వైర్‌లను, ఆయిల్‌ను దొంగిలించారని చర్ల విద్యుత్ శాఖ ఏడీఈ శేషాద్రినాయుడు ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నకమలాపురంలో పూరిల్లు దగ్ధం



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* మండల పరిధిలోని చిన్నకమలాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. చిన్నకమలాపురం గ్రామానికి చెందిన కోరం రామకృష్ణ అనే వ్యక్తికి చెందిన పూరిల్లు షాట్‌సర్క్యూట్ వలన మంటలు చెలరేగి ఇంటిపై కప్పుకు అంటుకొని మంటలు వ్యాపించడంతో ఈ అగ్నిప్రమాదం సంబవించినట్లు స్థానికులు చెపుతున్నారు. ఈ అగ్నిప్రమాదంలో పూరి ఇంట్లో ఉన్న వంటసామాగ్రి, బట్టలు, ధాన్యం పూర్తిగా అగ్నికి ఆహుదయ్యాయి. ఈ అగ్నిప్రమాదం సంబవించిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో చుట్టుపక్కల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అగ్నిప్రమాద విషయాన్ని భద్రాచలం అగ్నిమాపక శాఖ కేంద్రానికి స్థానికులు సమాచారం అందించారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** కట్టుకున్న భార్య కాపురానికి రావడం లేదని భర్త మనస్థాపం చెంది పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముచ్చర్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు బొడ్డుపల్లి ఉపేందర్ (28) భార్య గత 6ఏళ్ళుగా కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది మద్యం మత్తులో పురుగు మందు సేవించి గత నెల 27న ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబీకులు ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు మృతుని సోదరుడు రాంబాబుపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




# దసరా సందర్భంగా వెలవెలబోయిన గిరిజన దర్బార్

*భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :*

బతుకమ్మ వారోత్సవాలు, దసరా పండుగ దగ్గర పడుతున్నందున గిరిజన దర్బార్‌కు వివిధ సమస్యల కొరకు విన్నవించుకోవడానికి గిరిజనులు తక్కువ సంఖ్యలో వచ్చారని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు గిరిజన దర్బార్‌కు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధికారిక కార్యక్రమాలలో ఉన్నందున, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా పోడు భూములకు సంబంధించిన సమస్యల కొరకు, అలాగే స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి, రుణాలు కొరకు, ఇతర వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ ద్వారా లభించే రుణాలు కరెంట్‌కి సంబంధించిన సమస్యలు, వ్యవసాయం, బోరు బావులు ఇతర వ్యక్తిగత



రుణాలు కొరకు అర్జీదారులు దరఖాస్తులు సమర్పించుకున్నారని, వారు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వానికి సంబంధించిన రుణాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించామని ఆయన అన్నారు. దసరా సెలవులకు విద్యార్థిని, విద్యార్థులు ఇండ్లకు వెళ్లిందున గిరిజన దర్బార్‌కు వచ్చిన ప్రతి అర్జీదారులకు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి సూచించామని ఆయన అన్నారు. దసరా సెలవులు ముగియగానే తిరిగి పిల్లలను తప్పనిసరిగా గురుకుల, ఆశ్రమ పాఠశాలలో పిల్లలకు సంబంధించిన తల్లిదండ్రులు స్వయంగా తీసుకొచ్చి సంబందిత ఉపాధ్యాయులకు అప్పగించాలని వారికి సూచించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ సురేష్ బాబు, ఇన్చార్జి విద్యుత్ శాఖ అధికారి మునీర్ పాషా, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ బసప్ప క్యాంపు నందు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీచైర్మన్ పోతిరెడ్డి వెంకటరెడ్డి బతుకమ్మ సంబురాలకు విచ్చేసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడిపాడి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. విజయదశమి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## వికాస తరంగిణి వితరణ

*చర్ల ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని మారుమూల రామచంద్రపురం గ్రామంలో నిరుపేద ఆదివాసీలకు వికాస తరంగిణి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇటీవల సంభవించిన అధిక వర్షాల కారణంగా రామచంద్రాపురం చుట్టూ వాగులు పొంగటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివాసీలు పడిన కష్టాలను తెలుసుకున్న వికాస తరంగిణి బాధ్యులు గుంజి పురుషోత్తం, బిల్లకంటి మల్లిఖార్జునరావు, మాణికారావు, అశోక్ కుమార్, గుంటుపల్లి నరసింహాచారి, ఏఐటియుసి నాయకులు గుంజి మాల్యాద్రి నేతృత్వంలో గ్రామస్తులకు రూ. 25వేలు విలువైన నిత్యావసర సరుకులు కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు. గణేష్ నగర్ యువజన కమిటీ సభ్యులు గోసంగి సాంబ, పోలూరి పండు, పొలురి రాము, రామగిరి అరుణ్, నర్సింహా మూర్తి, పసిగంటి సంతోష్, అంజి, గిరిజన యువత చందు, ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డిల చేతులమీదుగా రూ. 27వేలు విలువ గల చెక్కును నరసమ్మ లంబాడీ కాలనీ వారి కుటుంబసభ్యులకు అందజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేలా సుధీర్, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, రాచమళ్ళ రాము, సతీష్, ప్రసాద్, రవి, పౌల్‌రాజ్, పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయాలి

### -మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి : ఐద్వా

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విదంగా రుణమాఫీలు చేస్తుందో డ్వాక్రా మహిళలకు కూడా రుణమాఫీ చేయాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మిడియం జయ అధ్యక్షతన ఐద్వా ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సరియం రాజమ్మ మాట్లాడుతూ .. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టే విదంగా దిశా చట్టాలను రూపొందించాలని, మండలంలోని పేదలకు ఆహార భద్రత కార్డులు మంజూరు చేయాలని, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాశీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కనకదుర్గ, రాజేశ్వరి, సుజాత, సారమ్మ, పాల్గొన్నారు.

## లలితా పరమేశ్వరి దేవాలయంలో సహస్రనామార్చన

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ (మనగుడి) కార్యక్రమంలో భాగంగా భద్రాచలం శాంతినగర్ కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీలలితాపరమేశ్వరి దేవాలయం నందు ఉభయ జిల్లాల హిందూధర్మ ప్రచార పరిషత్ కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలకా నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆలయం నందు స్థానిక మహిళలచే లలితా సహస్రనామాలు, విష్ణుసహస్రనామం సాయంత్రం 4 గంటల నుండి ఆలయం నందు హైద్రాబాద్ వాస్తవ్యులు శ్రీరామభట్టార్, భాగవత్ అన్నమయ్య హరికథ కాలక్షేపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, లలితా పరమేశ్వరి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వర్తకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీదేవీనవరాత్రి ఉత్సవాలు

*సారపాక ప్రభాతవార్త:*



సాకేతపరి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీదేవీ సప్తదశ 17వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని దుర్గగా అలంకరించి, లక్ష్మీ దుర్గ హోమాన్ని మండపంలో నిర్వహించారు. అమ్మవారిని వివిధ రంగుల గాజులతో అలంకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాకేతపురి వర్తక సంఘం, నవరాత్రి ఉత్సవ కమిటీ, అధ్యక్ష కార్యదర్శులు ఎం. వి. సుబ్రహ్మణ్యం, వై. కామేశ్వరరావు, గోపికృష్ణ, కమల్ సాహు, వెంకన్న, శ్రీరామ్, అయ్యప్ప, డి. కిషోర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవీరలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మవారు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో గల శ్రీలక్ష్మీతాయారమ్మవారు శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల ఎనిమిదవరోజు సందర్భంగా సోమవారం శ్రీవీరలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వీరలక్ష్మి అలంకారంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మవారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు విచ్చేసారు. అర్చకస్వాములు అక్టోబర్ 5వ తేదీన జరిగే విజయదశమి సందర్భంగా శమీ పూజ, ఆయుధపూజ, శ్రీరామలీలా మహోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీవీరలక్ష్మీ రూపంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మ ముందు అనేకమంది మహిళలు పాల్గొని కుంకుమపూజలు నిర్వహించారు. అదేవిదంగా శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్రకూట మండలంలో శ్రీరామాయణ పారాయణ మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# తూర్పుతండాలో బతుకమ్మ సంబురాలు




***బోనకల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పుతండాలో ఆదివారం రాత్రి 8వ రోజు బతుకమ్మ పండుగ సంబురాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎస్సై తేజావత్ కవిత కుటుంబ సమేతంగా హాజరైనారు. ఎస్సై కవితను తూర్పుతండా మహిళలు పూల వర్షంతో ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. ఎస్సై కవిత కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మహిళలతో, చిన్న పిల్లలతో బతుకమ్మ, కోలాటం ఆడారు. బతుకమ్మ, కోలాట నృత్యాల ను ఎస్సై కుటుంబ సమేతంగా ప్రత్యేకంగా తిలకించారు. 9రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ సంబురాలలో భాగంగా 8వ రోజున వెన్నుముద్దల బతుకమ్మ సంబురాలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటారు. మహిళలు పాడిన పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం మండల కార్యదర్శి అజ్మీర గోపి, ఎస్టీ సెల్ మండల అద్యక్షులు ముడావత్ సైదా, అజ్మీరా రాము, అజ్మీర చిరంజీవి, అజ్మీర శ్రీరాములు, గణపారపు వెంకటేశ్వర్లు, అజ్మీర కృష్ణ, భూక్యా చిరంజీవి, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్యా భద్రునాయక్, తూర్పు తండా పెద్దలు అజ్మీర మోతిలాల్, లచ్చిరాం, కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నల్లు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హోరాహోరీగా వాలీబాల్ పోటీలు



## ప్రథమ బహుమతి విజేత రెబ్బవరం

***చింతకాని, అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని పందిళ్ళపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2రోజుల పాటు హోరాహోరీగా వాలీబాల్ పోటీల్లో జరిగాయని ఈ క్రీడల్లో దాదాపు 18జట్లు పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని రెబ్బవరం గ్రామం జట్టు సొంతం చేసుకుంది. ద్వితీయ బహుమతిని నాగిలిగొండ గ్రామం, తృతీయ బహుమతి కమలాపురం సొంతం చేసుకున్నవి. ఈ సందర్బంగా గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి దాత రూ. 10,116లు ఇనుకుల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ జ్ఞాపకార్ధం వారి కుమారులు ఇనుకుల నాగసురారెడ్డి అందజేశారు. ద్వితీయ బహుమతి దాత ఆలవాల జనార్దన్ రూ. 7,016లు అందజేశారు. తృతీయ బహుమతి దాత మండెం రాములు రూ. 5,016లు అందజేశారు. ఈ క్రీడలలో క్రీడాకారులకు షీల్డ్ల దాత లింగం సైదులు జ్ఞాపకార్ధం వారి కుమారులు లింగం రామారావు, క్రీడాకారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుకుల నాగసూరారెడ్డి, అలవాల జనార్దన్, గ్రామ పెద్దలు వత్సవాయి జానకి రాములు, లింగం రామారావు, మండే రాములు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్, ర్యాలీ, అభినందన సభ



***ఎర్రుపాలెం,అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం, నర్సింహాపురం గ్రామంలో పలు కార్యక్రమాలకు నియోజకవర్గ, మండల, స్దానిక ప్రజా ప్రతినిదులతో కలిసి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆసరా పెన్షన్‌లు ఎకౌంట్‌లో పడిన సందర్బంగా వారు ఏర్పాటు చేసిన భారీ, ర్యాలీ, అభినందన సభలో పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం నర్సింహాపురం సర్పంచి ఇటీవల మరణించడంతో వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నర్సింహాపురంలో గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్ సేవా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పంపి సాంబశివరావు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, కృష్ణారెడ్డి, సంక్రాంతి కృష్ణారావు, వైస్ ఎంపీపీ రామ్‌కోటయ్య, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, చందంరాజు పురుషోత్తంరాజు, కాలేశ్వరరావు, మండల సంబందిత గ్రామాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, హాజరైనారు.

# ఘనంగా దేవీ నవరాత్రులు, బతుకమ్మ వేడుకలు




***పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త***

మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవీ నవరాత్రుల ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని, అమ్మవారి పూజా కార్యక్రమాల్లో గాజులు సమర్పించి, ఘనంగా పూజించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా డ్యాన్స్ బేబి డ్యాన్స్, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని, సాంప్రదాయ దుస్తులను ధరించి, అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మండల పరిధిలోని అడవిమల్లేలలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలతో ఆడిపాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పోయి రావమ్మా.. మళ్ళీ రావమ్మా.. అంటూ ఆడి పాడుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, మూడు వెంకటేశ్వరరావు, దారావత్ నాగేశ్వరరావు, మూడు గోపి, సతీష్, ప్రేమ్ కుమార్, బాలాజి, వెంకన్న, ఆంజనేయులు, నర్సమ్మ, పద్మ, రాజేశ్వరి, పిచ్చమ్మ, సునీత, లలిత, విజయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఏవో తారాదేవి

***కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:***

మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ప్రకృతి పూలతో, అన్నదాతలు పండించిన పంటలతో పెద్ద బతుకమ్మను అందంగా పేర్చి వేడుకలలో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి నృత్యాలు చేశారు. ఖమ్మంలో పండుగ వాతావరణంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాల అనంతరం ఏవో తారాదేవిని డీఏవో ఎం.విజయనిర్మల, డీఏవో ఆఫీస్ ఏడిఏ బి.సరిత, ఏవోలు వాణి, ఛాయ, ఏఈవోలు షిరిణ్మయి, సరిత, అఫీస్ పాల్గొని తారాదేవిని అభినందించారు.




## ఘనంగా కుంకుమార్చన



***బోనకల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

మండల కేంద్రంలో గల మాజీ జడ్పీటీసీ బానోతు కొండ ఇంటి దగ్గర్లో ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి నవరాత్రులు సందర్బంగా సోమవారం స్దానిక మహిళా భక్తులు భక్తిశ్రద్దలతో కుంకుమార్చన పూజ సోమవారం నిర్వహించారు. బతుకమ్మ పండుగ చివరిరోజు కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలు తయారు చేస్తున్నారని ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రుల సందర్బంగా అమ్మవారికి విరాళాలు రూపంలో సహకరించిన భక్తులందరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కొలువై ఉన్న శ్రీ దుర్గామాత అమ్మవారు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 6గంటల నుండి అంగరంగ వైభవంగా ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఊరేగింపు కార్యక్రమానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఉత్సాహభరితంగా బతుకమ్మ సంబురాలు



***బోనకల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

స్దానిక బోనకల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలు ఉత్సాహ భరితంగా కొనసాగుతున్నాయి. పలు రకాల పాటలతో, కోలాటాలు ఆడుతూ.. ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడెపూడి వేణుమాదవ్, ఎస్సై తేజావత్ కవిత, ఎంపీవో వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, ఆర్ఔ గుగులోత్ లక్ష్మన్, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఏపీఎం యద్దనపూడి పద్మాలత, ఏసీడీపీవో కమలప్రియ, వివిధ గ్రామ పంచాయితీల కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది నృత్యం చేస్తూ విజయవంతంగా పూర్తి చేశారు. నోట్ పోటో కలదు

## ఘనంగా బతుకమ్మ వేడుక



***ఎర్రుపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :***

ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలలో ఎంపీపీ దేవరకొండ శిరీష సోమవారం పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ మండల ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునానన‌రు. ఈ కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, జడ్పీటీసీ కవిత, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎమ్మార్వో తిరుమలచారి, ఐకెపి ఎంపీఎం వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ కృష్ణశ్రీ, ఎంపీపీ రామచోటయ్య, సంక్రాంతి కృష్ణారావు, దోమందుల సామెల్, అప్పమ్మ, పెరుగు రామకృష్ణ, కత్తి నాగమణి, వివిధ గ్రామాల సెక్రటరీలు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపీడీవో, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.




## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న పీహెచ్ఎం, ఆశ్రమ పాఠశాల, హాస్టల్‌లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, డైలీవేజ్‌సిబ్బందికి వేతనాలు అందాక అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ కార్మిక, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు హుస్సేన్ కోరారు. సోమవారం ఐటీడీఏ పీవోగౌతమ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అవుట్ సోర్సింగ్‌కు 14 నెలలు, డైలీవేజ్‌కి 6 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయమై అధికారులను అడుగగా బడ్జెట్ లేదని అంటున్నారని, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వీఆర్ఏల దీఓఆ శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. వేలాది మంది వీఆర్ఏలను నిరుద్యోగులుగా మార్చిందని, రెండేళ్లుగా వీఆర్ఏల కుటుంబాలు అవస్థలు పడుతున్నాయన్నారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలో తొలగించిన వీఆర్ఏలను సర్దుబాటు చేస్తామని, అసెంబ్లీలో ప్రకటించి ఏండ్లు గడుస్తున్నా ఆ హామీని పూర్తిస్థాయిలో నిలబెట్టుకోలేదన్నారు. సాబీర్‌పాషా, వీఆర్ఏలు రాజు, జావీద్, సాయి, రమేష్, నాగమణి, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

*పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



వర్తక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. దసరానవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మహిళలు శ్రీ సీతారామాలయ భజన మందిరం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, పద్మశాలీ సంఘం సభ్యులు, వనిత, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*

అమ్మవారి దయ వల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతోచల్లగా ఉండాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని గణేష్ టెంపుల్, త్రిమాత గుడి, పెద్దమ్మతల్లి గుడి (సెంట్రల్ వర్క్‌షాప్)లో అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సన్మానించారు. ఈకార్యక్రమంలో రవనమా బేబి సరోజిని, వనమా హర్షిణి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి



శంకర్‌బాబు, ఈవో సులోచన, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, బాలిశెట్టి సత్యభామ, రుక్మాంగదర్ బండారి, పరమేష్, పల్లపు లక్ష్మణ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



ప్రజలు సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో అందజేసిన వినతులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అదికారులకు ఎండార్స్ చేసినట్లు చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారులు నివేదికలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, డీడబ్ల్యూవో వరలక్ష్మి, పీఆర్ ఈఈ సుధాకర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్, ఆర్డీవో స్వర్ణలత పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న పొంగులేటి

*పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం చైర్మన్ మహిపతి రామలింగం, ధర్మకర్తలు చింతా నాగరాజు, గంధం వెంగళరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, మాలోత్ సువాలి, కాటారపు లక్ష్మీనారాయణ, కిలారు నాగమల్లేశ్వరరావు, బేతంశెట్టి విజయ్‌కుమార్‌లు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. సన్మానించి శాలువ కప్పి సత్కరించారు. అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జగన్నాథపురం ఎంపీటీసీ మూడ్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంపట్నంలో బతుకమ్మ వేడుకలు

*పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



మండలంలోని యానంబైలు, సీతారాంపట్నం గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు జరిగాయి. సీతారామచంద్రస్వామి గుడి వద్ద చివరిరోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా పండుగ జరిగింది. మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలం, రెడ్డిపాలెం గ్రామంలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అందుకుంటున్న దుర్గామాత మండపంలో మండల విశ్వహిందుపరిషత్ దుర్గావాహిని ఆధ్వర్యంలో సోమవారం దుర్గాసప్తశ్లోకి పారాయణ, ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అర్చకపురోహిత్ తెలంగాణ రాష్ట్ర సహ ప్రముఖ్ ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమాలచే దుర్గా సప్తశ్లోకి పారాయణ, భజన, ఆయుధపూజ జరిపించారు. అనంతరం ప్రసంగిస్తూ భగవత్ స్వరూపాలలో రెండు శక్తి స్వరూపాలున్నాయని,అతి బలవంతుడు ఆంజనేస్వామి అయితే, ఆది పరాశక్తి దుర్గామాత అని, సమాజంలో హిందుత్వం మీద, హిందూ దేవాలయాల మీద, హిందూ బిందువుల మీద నిత్యం అరాచకాలు జరుగుతున్నాయని, దుర్గామాత శక్తి స్వరూపాలైన దుర్గావాహిని కార్యకర్తలు అరాచక శక్తులకు బుద్ధి చెప్పడం కొరకు సంఖ్యాబలం పెంచుకుని శక్తి సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటనా కార్యదర్శి గడిదేశి వేంకటేశ్వర్లు, మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి, శిక్షక్ రేడగి స్వరశ్రీ, దుర్గావాహిని జిల్లా సహ సంయోజిక చక్కా నిహారిక, ప్రఖండ సంయోజిక బూరం ప్రియాంక, సహ సంయోజిక ఈదలపరపు పుష్పలత, మండల సంయోజిక కొమ్మిడి శ్రావణి, పూర్తి సమయ కార్యకర్త చక్కా కళ్యాణి, తాళ్ళ సింధు, చిక్కాల నాగజ్యోతి, కైలూరి మానస, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:

దసరానవరాత్రుల్లో భాగంగా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం నాడు ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి, అధికారులు పాల్గొని ఆయుధ పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ వెంకటేశ్వరబాబు, డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐలు సోములు, కామరాజు, దామోదర్, సుధాకర్, జిల్లా పోలీసులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలి

చంద్రుగొండ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సరైన స్థల లేక, ఉండటానికి ఇళ్లు లేక, అద్దె చెల్లించలేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రామడుగు వెంకటాచారీ, అన్నవరపు కనకయ్య, రామిరెడ్డి, పెద్దిన్ని వేణు, గాలి రామారావు, కాకా సీత, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, మిర్యాల మోహన్‌రావు, రాయి రాజా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చంద్రుగొండ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చంద్రుగొండలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చి వారి కలలను నెరవేర్చినందుకు సీఎంకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రాజేష్ నాయక్, మాలోత్ భోజ్యా నాయక్, మోహన్ నాయక్, వీరన్న నాయక్, శ్రీను నాయక్, రంగా నాయక్, హరి, రమేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి తండాలో దేవీ నవరాత్రులు

చుంచుపల్లి, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:

మండలంలోని చుంచుపల్లి తండా పంచాయతీలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎంపీపీ బాదావత్ శాంతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీహరి, మాలోత్ రాజా, బాబు, సురేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## టీపీసీసీ మెంబర్ ఎడవల్లికి సన్మానం

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణరెండవసారి ఎన్నిక కావడంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్నాథపురం పంచాయతీలో కొండెం వెంకన్నగౌండ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధర్మసోతు తావుర్యా, జాటోత్ రాంకోటి, మాలోత్ వీరు, ధర్మసోతు శ్రీను, లావుడ్యా ఈరు, ధరావత్ నాగేశ్వరరావు, బానోత్ మాలు, బొమ్మగాని పురుషోత్తం గౌడ్, ధరావత్ భద్రు, ధరావత్ గన్యా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కోనేరు

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ కుటుంబ సమేతంగా మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోత్రనామార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రసాద్, కొంకటి వెంకట్‌రెడ్డి, మాలోత్ ప్రశాంత్, అజ్మీరా రాము, బియ్యని విజయ్, బురుగడ్డ బాబు, తిప్పిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌కే బడే సాహెబ్, కృష్ణరెడ్డి, చిన్న రాములు, ధర్మసోత్ సీతారాం, దారావత్ లక్ష్మణ్, కొండపల్లి నాగయ్య, బోడా శంకర్‌తదితరులు పాల్గొన్నారు.

## ఎడవల్లి ఆధ్వర్యంలో బతుకమ్మసంబురాలు

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:

టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ సతీమణి ఎడవల్లి సుశీల ఆధ్వర్యంలో వారి ఇంటి ఆవరణలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఎడవల్లి దంపతులు పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, బాలు నాయక్, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, కొప్పుల రమేష్‌లు పాల్గొన్నారు.






## మండలంలో పొంగులేటి పర్యటన

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారంపర్యటించారు. తవిశెల గూడెం ఉప సర్పంచ్ లింగం శ్రీను, ముదిరాజ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, పిట్టల రామారావు, న్యాయవాది సోను వెంకట్‌రెడ్డి, శీలం ప్రశాంత్‌లు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను కలుసుకొని వారితో మాట్లాడారు.

## రైతు పక్షపాతి కేసీఆర్ : కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ అని, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ కార్యాలయంలో రైతులకు రుణాలు పంపిణీ చేశారు. రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతు రుణమాఫి, రైతుబంధు, ఐదు లక్షల రూపాయలు ఇన్సురెన్స్ పథకం, రైతు వేదికలు, రైతు కల్లాలు, డంపింగ్‌యార్డులు, వైకుంఠ ధామాలు, రైతు కల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు నిర్మించారన్నారు. అనంతరం నవరాత్రి వేడుకల్లో కొత్వాల దంపతులు పాల్గొని పూజలు చేశారు. వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణరావు, సీతారాంబాబు, చౌగాని పాపారావు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన గిరిజన ఉద్యోగులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హాతీరాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొటున్న సమస్యలను, ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లను, కొత్త నోటిఫికేషన్లను విడుదల చేసి ఖాళీలను వెంటనే భర్తీ చేసే విధంగా చూడాలన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.















# సర్దార్ పటేల్ స్టేడియంలో మహా బతుకమ్మ సంబరాలు

**-పాల్గొన్న కలెక్టర్, సిపి దంపతులు**

*ఖమ్మం అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
సర్దార్ పటేల్ స్టేడియంలో మహా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్‌లు కుటుంబ సమేతంగా రాగా, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ బచ్చు విజయ్‌కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా డిఆర్‌డివో విద్యా చందన, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహానవమి, విజయదశమిని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకుంటున్నామని ఆయన వివరించారు. జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.





# విద్య సంస్కరణల దిశగా ప్రణాళిక

**-ప్రభుత్వ బడుల్లో పట్టిపీడిస్తున్న సమస్యలు**

**-ప్రభుత్వ విద్యాలయాల్లో అరకొర ఉపాధ్యాయులు**

**-కొరవడిన మౌళిక సదుపాయాలు**

**-ఆధునీకరణకు పీఎంశ్రీ పథకానికి శ్రీకారం**

*రఘునాథపాలెం అక్టోబర్ 3 ప్రభాతవార్త:*
స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. పాలకులు మారుతున్న విద్యలో మాత్రం ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. 75వ ఏటా స్వాతంత్ర్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకున్న నేపథ్యంలో విద్యను పటిష్టం చేయాలనే లక్ష్యం నెరవేరే సూచనలు కనిపించడం లేదు. పాఠశాలల్లో మెరుగైన వసతులు కొరవడ్డాయి. ప్రభుత్వ విద్యాలయాల్లో అరకొర ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ బడులలో సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. విద్య సంస్కరణల దిశగా ప్రణాళిక బద్ధంగా ఆదునీకరణకు పిఎంశ్రీ పథకానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో మేలిమి విద్యను అందించటానికి కసరత్తు జరుగుతుంది. అనాదిగా వెంటాడుతున్న విద్యపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అధ్యాయనానికి వచ్చారు. ఆధునికంగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దటానికి ప్రధానమంత్రి పాఠశాలలో పథకాన్ని అమలులోకి తీసుకురానున్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని పురస్కరించుకొని అత్యుత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ పథకానికి గ్రీన్‌సిగ్నల్ పలికింది. ప్రాథమికస్థాయి సెకండరీ విద్యాదాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల నిర్వహణలోని బడులను ఈ పథకం కింద ఎంపిక చేయనున్నారు. ఎంపిక చేసిన ఈ పథకానికి బడులలో ప్రయోగశాలలు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, గ్రంథాలయాలు వినియోగంలోకి రానున్నాయి. విద్యను కేంద్రం పూర్తిగా తన ఆదీనంలోకి తీసుకునే ప్రయత్నంలోనే భాగంగా పిఎంశ్రీ పథకానికి శుభం పలికింది. దేశీయంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యకు సరిపడ ఉపాధ్యాయులు నేటి వరకు కూడా ఖాళీల భర్తీ నోచుకోలేదు. మౌళిక సదుపాయాల కొరత, డ్రాపౌట్‌లు, చదువులో సరైన ప్రణాళికలు లోపించినట్లు విద్యావేత్తల నివేదికలను బట్టి విశదమవుతుంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లక్షలాది పోస్టులు ఏండ్ల తరబడి ఖాళీగా ఉన్నాయి. ప్రైవేట్ బడులతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన దాని కన్న సగం మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థ నివేదికలు సైతం ఇటీవల వెల్లడించింది. దీంతో సరిపడ టీచర్లు లేకపోవడం, పిల్లల అభ్యసనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆరవ తరగతి పిల్లలలో 40 శాతం కనీసం రెండవ తరగతి పాఠ్య పుస్తకాలు చదివే స్థితిలో లేకపోవడం విశేషం. మరో వైపు మధ్యాహ్న భోజన పథకంలో కూడా సరైన ఫలితాలు రావడం లేదు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు తొమ్మిది నెలల కాలంలో పాఠశాలల్లో నాసిరకం భోజనం వల్ల చాలా మంది పిల్లలు అస్వస్థతకు గురైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటి తరుణంలో పిల్లల భోజనం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న అరకొర నిధులు ఏమాత్రం చాలవన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆరు దశాబ్దాల క్రితం కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఈ విద్యాలయాల్లో కూడా సరైన బోధన లేకపోవడంతో విద్య పూర్తిగా కుంటుపడింది. చాలా మంది విద్యార్థులు కేంద్రీయ విద్యాలయాలలో విద్యకు స్వస్తి పలికి ప్రైవేట్ విద్యాలయాలకు మొగ్గు చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకపోవడం, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో పాలకుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. కేంద్రం ప్రతిష్టాత్మకంగా ప్రకటిస్తున్న పాఠశాలల్లోని పరిస్థితి ఇలా ఉంటే కొత్తగా అమలులోకి తీసుకురానున్న పిఎంశ్రీ ఎంత వరకు సత్ఫలితాలు ఇస్తుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంచర్యలను బట్టి చూస్తే తీవ్ర సమస్యలతో కునరిల్లుతున్న సమయంలో విద్యావిధానంపై చేస్తున్న అధ్యాయనంపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో విద్యవ్యవస్థ ఆన్‌లైన్‌కు మళ్లించిన ఆ విధానంపై చాలా మంది ఉపాధ్యాయులకు అప్పట్లో అవగాహన లేక పిల్లలకు సరిగ్గా పాఠాలు బోధించలేకపోయారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. భవిష్యత్తులో విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు సరైన బోధన కొనసాగేలా ఉపాధ్యాయులకు డిజిటల్ తరగతులపై శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్తలు, విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు నడుం కట్టాలన్న ఉద్ధేశ్యంతో దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలలను పట్టిపీడీస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన దృష్టి సారించి అసమానతలను తొలగించి పిఎంశ్రీ పథకాన్ని పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిధులు కేటాయించి అత్యుత్తమ విద్యను దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద పిల్లలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# ప్రజావాణి వినతులు త్వరిగతిన పరిష్కరించాలి



**ఖమ్మం అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
ప్రజావాణి వినతులు త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్, ఖానాపూర్ హవేలి ఖమ్మం నుండి నూతన పాటి సంజీవరావు ఇంటి నెం. 1-548,1-549ల ఆన్‌లైన్ రికార్డు వివరాలు ఇప్పించుటకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేంసూర్ మండలం అమ్మపాలెం నుండి బ్రహ్మయ్య, సాయిబాబులు తమకు ఇవ్వవలసినదిగా కోరగా, పరిశీలనై తహాశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్**



**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:**
ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఈనెల 24న తెలంగాణలోకి ప్రవేశించనున్నదని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ తెలిపారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ మైనార్టీల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్, బీజేపీ రెండు కలిసి దేశాన్ని విచ్ఛిన్న చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గాంధీజీ ఇచ్చిన పిలుపు హిందూ,ముస్లిం బాయి బాయి అనే నినాదంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, డివిజన్ అధ్యక్షులు మహ్మద్ సయ్యద్,నగర మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్బాస్, మైనార్టీ నాయకులు ముజాహిద్, ఇబ్రహీం, షేక్ జాని పాషా, వసీం, అబ్దుల్ ఆహాద్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సహాయకులకు నిత్యావసర వస్తువులు

**-తహశీల్దార్ నరసింహారావు వితరణ**



**రఘునాథపాలెం అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
గ్రామ రెవెన్యూ సహాయకులు విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న వారికి కుటుంబ పోషణ గడవక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా చిరు ఉద్యోగులకు వితరణ కింద అపన్నహస్తం ద్వారా నిత్యవసర వస్తువులను రఘునాథపాలెం తహశీల్దార్ గరిడి నరసింహారావు సోమవారం అందజేశారు. బియ్యంతో పాటు అన్ని రకాల వంట సామాగ్రికి సంబంధించిన సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలో ఉన్న వారికి ఒక్కొక్కరికి నిత్యవసర కిట్లను అందించారు. మండల వ్యాప్తంగా సమ్మెలో ఉన్నటువంటి 22 మందికి వీటిని ఆయన తన సొంత ఖర్చులతో ఉదార స్వభావంగా భావించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విఆర్ఏల సంఘం ఉపాధ్యక్షులు అమరం రాము, నయాబ్ తహశీల్దార్ కృష్ణ, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, మండలంలోని విఆర్ఏలు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రౌండింగ్ కాని యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

**ఖమ్మం అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



దళితబంధు మంజూరులో ఇంకనూ గ్రౌండింగ్ కాని యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో అధికారులతో కలెక్టర్ దళితబంధు కోర్ కమిటీ సమావశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరు యూనిట్లను వంద శాతం మొత్తం వారి ఖాతాల్లో జమ చేసినట్లు, లబ్ధిదారులు ఎంపిక చేసిన యూనిట్ల సేకరణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. కార్ యూనిట్ల గ్రౌండంగ్ విషయమై చర్యలు చేపట్టి ఈ నెల 10 లోగా కనీసం 70 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టరన స్నేహలత మొగిలి, ఆర్డీవో రవీంద్రనాథ్, జడ్పీ సీఈఓ అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి కిషన్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల,జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ వేణు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**కార్పొరేషన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మంత్రి పిఏ రవికిరణ్, స్థానిక కార్పకార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్‌రావులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కొలనుపాక రమాదేవి, డివిజన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ ఉమలత, పొన్నం శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, దివ్యమూర్తి,కమర్తపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న రక్తదానం మిన్న

**-జిల్లా అధ్యక్షులు సంజీవరావు**

**రఘునాథపాలెం అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయటం అన్ని దానాల కన్న మిన్న అని ఖమ్మంజిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు అన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన ఆయన ఖమ్మం నగరంలోని ప్రముఖ కూరపాటి వైద్యశాల డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ సమక్షంలో రక్తదానం చేశారు. వీరితో పాటు ఖమ్మం జిల్లా బీసీ అధ్యక్షులు అంగడాల అనిల్ యాదవ్, యూత్ జిల్లా అధ్యక్షులు మారపాక వృద్ధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఖమ్మం టౌన్ అధ్యక్షులు వడకాల ప్రవీణ్‌యాదవ్, తోరగంటి దశరథ్ అనిల్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ప్రధాన కార్యదర్శి లింగపోగు దిలీప్, రఘునాథపాలెం మండలశాఖ అధ్యక్షులు మందా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి ఖమ్మం:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు ఉన్న హక్కులను సైతం హరిస్తున్నాయని టీయూడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ ఆరోపించారు. సోమవారం జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయు ఖమ్మం జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆవుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అము చేసిన సంక్షేమ కార్యక్రమాలను కూడి నేటి బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వఆలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంఒ నూతన కార్యవర్గాన్ని



ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు నర్వనేని వెంకటరావు, ఏనుగు వెంకటేశ్వర్లు, వనం వెంకటేశ్వర్లు, మైసా పాపారావు, నామ పురుషోత్తం, శ్రీనివాసరావు, విజయ్, జకీర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు సంఘం నిత్యావసర సరుకులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*



మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కొండాయిగూడెం గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలుకు నిత్యవసర సరుకులు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సురేష్, మామిడిపల్లి సీతారాములు, దాచెపల్లి శ్రీనివాస్, బత్తిని చందర్‌రావు, శ్రీను, శ్రీకాంత్, సురేందర్ పటేల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పీసీసీఎఫ్‌ను కలిసిన జేవీఎస్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*



వన్య ప్రాణుల వారోత్స వాల్లో భాగంగా హైదరాబాద్ అరణ్య భవన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(పీసీసీఎఫ్) ఆర్ఎం డోబ్రియా ల్‌ను మణుగూరుకు చెందిన ఎన్జీవో గ్రీన్ వారియర్ జెవిఎస్ చంద్రశేఖర్ కలిసి వినతి పత్రం అందజేసినట్లు సోమవారం తెలిపారు.

## దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు సోమవారం దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హైద్రాబాద్‌కు చెందిన వాసంశెట్టి సైదులు, రాధిక దంపతులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములతో అమ్మవారికి అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గాదేవీ అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) క్రీడాకారులను చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న సోమవారం జెన్కో కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందిచారు. ఇటీవల శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 3 రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ ఇంటర్ ప్రాజెక్టుల షటిల్ బ్యాట్మెంటన్ ట్రోర్నమెంట్‌లో బీటీపీఎస్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ఓపెన్ డబుల్స్‌లో ద్వితీయ స్థానం, టీం ఈవెంట్ నందు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్న తన కార్యాలయంలో క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు జెన్కో సంస్థ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. రానున్న రోజుల్లో అన్ని క్రీడల్లో పాల్గొని బీటీపీఎస్‌కు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని, క్రీడలతోపాటు ఉద్యోగ బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కె.నర్సింహారావు, జట్టు మేనేజర్ సీహెచ్ రాజబాబు, కెప్టెన్ బి.సత్యనారాయణ, సతీష్‌రెడ్డి, సురేష్, గణి, రాయిసాబ్, నవీన్‌రెడ్డి, బీమ్య తదితరులు పాల్గొన్నారు.



## దసరా పండుగకు ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*



దసరా పండుగ సెలవులకు ఇంటిని వదిలి వేరే ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇవ్వడం వల్ల ఆ ప్రాంతాల్లో పోలీసు బీట్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీసు స్టేషన్ల పరిధిలో నివసించే పట్టణ, గ్రామ ప్రాంత ప్రజలు 6300532713 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలు, గూగుల్ లొకేషన్‌ను పంపించడం ద్వారా పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దొంగతనాలు అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో సాధ్యమైనంత వరకు విలువవైన వస్తువు, ఆభరణాలు తమ ఇండ్లలో వదిలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండగ సెలవులకు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని తెలిపారు.

## విఆర్ఏలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విఆర్ఏల దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సుమారు 22వేల మంది విఆర్ఏలు ప్రభుత్వ తమకు ఇచ్చిన హామీ పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్లతో 71 రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు, ఐఎఫ్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రుల పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్3:*

మండలంలోని శ్రీపంచముఖ వేదగాయత్రి మాత ఆలయంలో అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా దుర్గాదేవి అలంకరణ సందర్భంగా సోమవారం చండీ హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్కులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేపల్లి వసంతాచార్యులు, ప్రదీప్, భక్కులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి గౌరమ్మా

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి.ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9 రోజులపాటు ఆడ బిడ్డల ఆటా పాటలు కోలాటాలు ఎక్కడెక్కడ నుంచో వచ్చిన ఆక్కా చెల్లల్ల సందడితో గ్రామాలు పరవశించాయి.9 రోజుల పాటు నీరాజనాలు అందుకున్న శివుడి ముద్దుల గుమ్మకు“నిద్రపో గౌరమ్మ..నిద్ర పోవమ్మా..నిద్రకు నూరేండ్లు నీకు వేయ్యేండ్లు..నిన్ను గన్న తల్లికి నూరేళ్లు..వెళ్లి రావమ్మా..మళ్లి రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు...అమావాస్య నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన కూడాళ్ల బతుకమ్మ నమూనాలను తీర్చిదిద్ది పండుగను మరింత శోభాయ మానంగా చేసింది తెలంగాణ ప్రభుత్వం దీంతో ఎక్కడ చూసినా పూల వనాలను తలపించింది.8 రోజుల పాటు సాగిన వేడుకంతా ఒక ఎత్తైతే 9 తొమ్మిదోరోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు ఒకెత్తు. బంతి,తంగేడు. గునుగు,కట్లాయి.పట్టు కుచ్చు,చామంతి,గుమ్మడి పూలతో సోమవారం కరకగూడెంలో అంత్యంత భక్తీ శ్రద్ధలతో బత్తుకమ్మ పేర్చిన ఆడబిడ్డలు వాటిని గద్దెవద్దకు చేర్చి డీజే.పాటలతో నృత్యాలు చేశారు.. అనంతరం భక్తి శ్రద్ధలు ఆనందోత్సహలతో పూజించి గంగమ్మ వడికి సాగనంపారు. సద్దుల బతుకమ్మ సంబురాలను మండలంలో సోమవారం ఘనంగా జరుపుకు న్నారు. ఉదయం నుంచి తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు,యువతులు.. సాయంత్రం గ్రామాల్లోని కూడళ్ల వద్దకు చేరుకొని. అక్కడ బతుకమ్మలను ఉంచి మహిళులు డీజే పాటలతో పాటలతో హుషారుగా నృత్యాలు చేశారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.



# జేకే ఓసీలో బొగ్గు తీసే పనులు ప్రైవేటుకు అప్పగించొద్దని వినతి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కొత్తగా వచ్చే జేకే ఓసీ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు పనులు ఓబీతో పాటు కోల్ కూడా ప్రవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని దానిని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఇప్పటి వరకు జేకే ఓసీలో ఓబీ (మట్టితీసే) పనులు ప్రవేటు వారు బొగ్గు తీసే పనులు సింగరేణి చేపడుతుందని వినతి పత్రంలో వివరించారు. పాత పద్ధతిలో కాకుండా మట్టి, బొగ్గు తీసే పనులను ప్రవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని, అలా చేస్తే ఇల్లెందు మనుగడకు ముప్పు ఏర్పడనుందని వివరించారు. ఓబీతో పాటు కోల్ పనులు ప్రవేటుకు అప్పగిస్తే ఇప్పుడున్న సింగరేణి కార్మికుల సంఖ్య సగానికి



తగ్గి వేరే ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని, దీనితో బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లెందు మనుగడకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లెందు మనుగడతో పాటు, కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ప్రవేటు కాంట్రాక్టర్లతో బొగ్గు తీసే పనులు చేయనీయకుండా, సింగరేణి కార్మికులతో చేపట్టాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ బొగ్గుకు పట్టినిల్లు అయిన ఇల్లెందు మనగడ కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికులకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ మద్దతు పలికారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి సంజీవరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి కోటయ్య, హౌజ్‌మియా, దరియాసింగ్, శ్రీనివాసరెడ్డి, బొల్లెద్దుల ప్రభాకర్, మేకల శంకర్‌రావు, బోలా, పాలెపు సత్యనారాయణ, ఆవుల శ్రీనివాస్, రవినాయక్, బుచ్చయ్య, రాము, జీవీ సత్యనారాయణ, ప్రభాకర్, రాజుకుమార్, రామారావు, బుచ్చిరెడ్డి, లింకన్, బాలాజి, సాంబమూర్తి, కలువల వెంకటేశ్వర్లు, మహబూబ్, శంకర, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రావణ దహనాన్ని నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:** బహుజనులకు ప్రతీకగ నిలిచే రావణాసురున ఇన విజయదలవి వేడకల పేరుతో రావణ వద చేయటం సరైన పద్ధతి కాదని తక్షణమే ఈ కార్యక్రమాన ఇన నిలిపివేయాలని ఎంఆర్ వీ నీ, వీ డీ ఎ న్ యఌ, ఏ వి వ్రై ఎ న్ పీడీఎస్‌యులకు చెందిన నాయకులు ఎమ్మెల్యే హరిప్రియను కలిసి సోమవారం వినతి ప్రతాన్ని అందజేశారు. ఈ మేరకు వారు విలేకర్లతో మాట్లాడుతూ, పూరాణాలను ఆదారంగ చేసుకోని మనిషిని మనిషిగా చూడని సామాజిక కుల వ్యవస్థను సృష్టించి ఒకరిని చంపి వేడుక



చేఉకోవటం వీటనే పండుగగా ప్రతి సంవత్సరం జరుపుకోటం సరైన పద్ధతికాదన్నారు. దసరా ఉత్సవాల్లో రావణాసురుని వధ నిర్వహించి దళిత బహుజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాన ఇన నిర్వహించాని ప్రభుత్వం ఎక్కడ, ఎప్పుడూ ఆదేశాలు ఇవ్వలేదన్నారు. రావణాసురుడు కొన్ని తెగలకు రాజ అని అలాంటప్పుడు రాక్షసుడు ఏలా అయ్యాడని రాముడు దేవుడు ఏలా అవుతాడన్నారు. పాలకుల అధిపత్యం కోసం ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించి పండుగలను జరుపుకోటం సరైందికాదన్నారు. దీని దృష్ట్యా తక్షణమే ఈ రావణ వధ వేడుకలను నిలిపివేయలాన్నరు. వినతి పత్రాన్ని అందజేసినవారిలో మెంతని వసంతరావు, కాంపాటి ఫృద్వీ, సాంబ, ఎట్టి ప్రశాంత్, తరుణ్‌కుమార్, నికి ౖ పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష పదవి గిరిజనులకే ఇవ్వాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణ టీఆర్ఎస్ అధ్యక్ష పదవి గిరిజనులకే ఇవ్వాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఈసం నరసింహారావు ఎమ్మెల్యేను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇల్లెందు ఎమ్మెల్యే బానత్ హరిప్రియ ఆహ్వానం మేరకు మూడేళ్ల క్రితం టీఆర్ఎస్‌లో తనతో పాటు 200 మంది ఆదివాసీ గిరిజనులను టీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాల్లో తాను చురుకుగా పాల్గొంటూ నియోజకవర్గ స్థాయిలో కూడా పార్టీ అభివృద్ధికి పని చేస్తున్నట్లు వెల్లడించారు. 20 ఏళ్లుగా ఆదివాసి ప్రజల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై పనిచేసినట్లు వెల్లడించారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ కోసం మూడేళ్లుగా ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టేకులపల్లి, బయ్యారం, గార్ల, కామేపల్లి, ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండల కమిటీల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులు ఆదివాసి కోయ గిరిజనులకు సముచిత న్యాయం జరగలేదని, ఇల్లెందు పట్టణ అధ్యక్ష పదవి అయినా ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆదివాసీ గిరిజనుడనైన తనకు ఇవ్వాలని కోరారు.

# నేటి నుంచి నిజాంపేట కోట మైసమ్మ జాతర

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిజాంపేట సమీప అటవీ ప్రాంతంలో ఉన్న కోటమైసమ్మ గుడి వద్ద నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతర మహోత్సవాని అన్ని ఏర్పాటు పూరి అయ్యాయి. 4 తేది మంగళవారం నుంచి 7తేది శనివారం వరకు జాతర నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. మొదటి రోజు నిజంపేట కట్టుగూడెం, రేపల్లెవాడ గ్రామలకు చెందిన మహిళలు పెద్దఎత్తున మేళతాళలతో తరలి వచ్చి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు సమర్పించటంతో పాటు బోనాలను సైతం అమ్మవారికి సమర్పిస్తారు. ఈ కార్య క్రమం అనంతరం జాతర మహఘట్టం అర్ధరాత్రి నుంచి ప్రారంభం





అవుతుందన్నారు. నఇందు కోసం ఇప్పటికే ఆలయన్ని రంగులతో అందంగ ముస్తాబా చేసారు. ఇక అలయంలోని అమ్మవారిని సైతం అందంగ అలకరించారు. ఇదిఇలా ఉండగ జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాటు్లు చేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గుండాల, అక్టోబరు 3 ప్రభాతవార్త : మండలంలోని గ్రామగ్రామాన పల్లెపల్లెనా అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘణంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా వేకువజాము నుండే తీరొక్కపూలు సేకరించి ఒక్కపొద్దుతో నిష్టగా అందంగా రంగు రంగు పూలతో పేర్చి నూతన వస్త్రాలు ధరంచి బతుకమ్మ బతుక్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆటపాటలతో పండగ సంబరం గ్రామగ్రామాన పల్లెపల్లెలో అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలో బతుకమ్మ ఘాట్‌వద్ద అందంగా అలంకరించిన బతుకమ్మలకు తిరుకొళ్ళూరి వెంకటేశ్వర్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసారు. అనంతరం ఊర చెఋవులో సమీప వాగుల్లో బతుకమ్మలను వదిలి పోయిరావమ్మా అంటూ వీడ్కోలు పలికారు.



# ఇల్లెందు వార్త

## గిరిజన బిడ్డకు ఐఐటిలో పిహెచ్‌డి సాధించడం అభినందనీయం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మారు మూల ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన బిడ్డ ఐఐటి ధన్‌బాద్, జార్కండ్ యూనివర్శిటిలో పిహెచ్‌డి చేయుట అభినందనీయం అని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. సోమవారం ఇక్కడ డాక్టర్ బాబాసాహెచ్ అంబేద్కర్ ఆసోసియేషన్ అఫ్ కామర్స్ సభ్యులు డాక్టర్ బానోత్ సంజయ్‌ప్రసాద్ నాయక్ సన్మాన సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ గిరిజనులు పట్టుదలతో ఏదైన సాధిస్తారని విషయాన్ని గుర్తు చేశారన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు పిహెచ్‌డిలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో యంపీపీ భూక్య రాధసైదులునాయక్, సర్పంచ్ బోడ సరిత, యంపీటిసి భూక్య బాలకృష్ణ, టీజెఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ భద్రునాయక్, కాంగ్రెస్ నాయకులు దళ్‌సింగ్‌నాయక్, గుండా నరసింహరావు, టీఆర్ఎస్ మండల అద్యక్ష కార్యదర్శులు వరప్రసాద్, బోడ బాలునాయక్, డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ ఆసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ సభ్యులు బానోత్ సక్రు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**టేకులపల్లి,ప్రభాతవార్త:** టేకులపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో మహిళలు, యువతులు సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబురాలను వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, రామలయ మైదానానికి భారి బతుకమ్మలతో వందలాది మంది మహిళలు, యువతులు తరలివచ్చారు. .బతుకమ్మ పాటలు, కోలాటం ఆడుతూ మహిళలు సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎయంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, గోల్యాతండా సర్పంచ్ బోడనిరోష మంగీలాల్‌నాయక్, టేకులపల్లి పంచాయతీ సర్పంచ్ బోడ సరిత, కోయగూడెం సర్పంచ్ కోరం ఉమాసురేందర్, వార్డు సభ్యులు నోముల భానుచందర్, వెంకన్న, తెరాస నాయకులు మంగీలాల్, మూడ్ సంజయ్, సతీష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దోమ నివారణకు చర్యలు తీసుకోండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



గ్రామాలల్లో దోమలు నివారించుటకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ తెలిపారు. సోమవారం సులానగర్ ప్రాథమిక వైద్యశాలల్లో జరిగిన సమావేశంలో వైద్యాధికారి విరుగు నరేష్ మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్లు, వాహనాల టైర్లు, కొబ్బరిబోండాలు ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమకాటు వలన చికెన్‌గూన్య, డెంగ్యూ, మలేరియా జ్వరముతో పాటు అనేక వ్యాధులు సంబవిస్తున్నాయని దోమల నివారణ జరిగితే గ్రామాలలోని ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో రాంచందర్, పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, సత్యం, రాంబాబు, శ్రీధర్, భద్రం, శంకర్, హెల్త్ అసిస్టేంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శాంతి కల్యాణం





## శ్రీ దుర్గా దేవి అలంకరణలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారు భక్తులకు సోమవారం శ్రీదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 47వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పురోహితుల ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను, సహస్ర నామార్చనలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం బాలత్రిపుర సుందరీ దేవి సమేత సదాశివ సోమేశ్వర స్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు పాల్గొని కల్యాణం తిలకించారు. అదే విధంగా స్థానిక రామాలయం వద్ద, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, డ్రైవర్ కాలనీలో, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో నారంవారిగూడెం విజయభవాని అమ్మవారి ఆలయం, ఫైర్‌కాలనీలో, గుర్రాలచెరువు సమీపంలో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మారుతీనగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో, అటెండర్ కాలనీలో ఉత్సవాలను జరుపుతున్నారు. మండలంలోని వినాయకపురం వద్ద వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించగా పలువురు దర్శించుకున్నారు.




# గాయత్రీ మాతకు 108 బిందెలతో అభిషేకాలు





దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దమ్మపేట శ్రీ గాయత్రీ ఆశ్రమంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తిజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా గాయత్రీమాతకు 108 బిందెలతో అభిషేకాలు నిర్వహించారు. గాయత్రి మాలదారులు, భవాని మాలధారులు, భక్తులతో ఈ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సత్తుపల్లి,అక్టోబర్ 03, ప్రభాతవార్త: దసరా నవరాత్రి మహోత్సవాలలో సోమవారం చద్దుల బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లి తామర చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలో నలు మూలల నుంచి మహిళలు వేలాదిగా బతుకమ్మలతో వచ్చి ఆట పాటలతో పాటు నృత్యాలతో, బతుకమ్మ పాటలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అగ్ర భాగాన స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావులు నిలిచారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిందన్నారు.

**మున్సిపాలిటీ ఆధ్వర్యంలో**

మున్సిపాలిటీ పరిధిలోగల అన్ని వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో తంగేడు, గునుగు, టేకుపూలు, చామంతి,పట్టు కుచ్చులు, బంతిపూలతో పెద్ద ఎత్తున అలంకరించిన బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. సాయంత్రం వేళ వర్షం వచ్చినప్పటికీ మహిళలు లెక్క చేయకుండా బతుకమ్మల నృత్యాలు చేస్తూ



ప్రధాన వీధిపై " ఒక్కేసి పువ్వేసి చందమామ .... ఒక్క జామాయే చందమామ " అంటూ పలు ఉయ్యాల పాటలను పాడుతూ పలువురిని అలరించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా పెద్ద ఎత్తున ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో సత్తుపల్లి పట్టణమంతా రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పట్టణమంతా సుందరంగా కనిపించింది. ఎమ్మెల్యే సండ్రపై ఉన్న అభిమానంతో మండల ప్రజలు బతుకమ్మల మధ్య ఎమ్మెల్యే సండ్ర పేరును పూల మధ్య పేర్చి జై సండ్ర జై సండ్ర అని అభిమానాన్ని చాటుకున్నారు.ఆ ఊరేగింపు కార్యక్రమం ప్రధాన రహదారి గుండా గుడిపాడు రోడ్డు మీదుగా తామర చెరువు వద్దకు నిమజ్జనానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా



మహేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషనర్ కె. సుజాత, ,సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గాదె సత్యం, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫీ, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు షేక్. చాంద్ పాషా,మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబీ, అద్దంకి అనీల్, దూదిపాల రాంబాబు, పలు గ్రామాల నుంచి సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, మందపాటి ముత్తా రెడ్డి, ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, పాకాలపాటి శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి, నల్లంటి ఉదయలక్ష్మీ, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకట రెడ్డి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, చిలుకుర్తి కృష్ణమూర్తి , టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని మొద్దులగూడెం పంచాయతీ రాచూరుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించడం జరిగింది. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో ముందుగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మెచ్చా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని అన్నారు. శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని యువత క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంకత ఉమామహేశ్వరరావు, ఎంపిటిసి నాయుడు శ్రీను, ఉప సర్పంచ్ దారా యుగంధర్, సర్పంచ్‌లు తోట రాజు, రూప్‌సింగ్, సున్నం రాము, రావూరి వీరయ్య, రాముడు, బుజ్జి, వీరప్ప, శ్రీరాముల ప్రసాద్, నాగేంద్ర, నర్సింహారావు, మడివి బాబు, కాకా వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో బతుకమ్మలతో సందడి

## మహిళలతో కలిసి స్టెప్‌లు వేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, అక్టోబర్ 03, ప్రభావార్త: మహిళలు బతుకమ్మలతో పెద్ద ఎత్తున పట్టణంలో బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బీఆర్ .అంబేద్కర్ విగ్రహం నుంచి ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి పాత సెంటర్ నుంచి తిరిగి రింగ్ సెంటర్ వద్దకు రాగానే రింగ్ సెంటర్ మొత్తం మహిళలతో జనసంద్రం అయింది. రింగ్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మహిళలతో కలిసి ఆట పాటలతో స్టెప్‌లు వేస్తూ బతుకమ్మ సంబరాలలో మహిళలతో తాను సైతం కోలాటం చేశారు. మహిళలతో ఎమ్మెల్యే సండ్ర రింగ్ సెంటర్‌లో గంటలకు పైగా ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషనర్ కె. సుజాత, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్,, వీరపనేని రాధిక బాబీ, టౌన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, మండల టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వల్లభనేని పవన్,



పోలీస్ బందోబస్త్ : బతుకమ్మల నిమజ్జన ర్యాలీలో ఏసీపీ ఎన్. వెంకటేష్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సీఐ టి. కరుణాకర్, రూరల్ సీఐ సీహెచ్. హనోక్‌లు వారి సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. అనంతరం బతుకమ్మలతో తామర చెరువు వద్దకు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు.

# పోడుభూములు పరిశీలించిన ప్రజాపంథా నాయకులు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో గల పోడుభూములను సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు సోమవారం సందర్శించడం జరిగింది. గత నాలుగు రోజులుగా పోడుభూముల విషయంలో ఇక్కడ గిరిజనులకు, అటవీ అధికారులకు మధ్య జరుగుతున్న ఘర్షణ నేపథ్యంలో భూములను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడి ఆదివాసీలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడుసాగుదారుల పట్ల దుర్మార్గపూరిత చర్యలకు పాల్పడుతుందని వీటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజా పంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాములు పేర్కొన్నారు. ఒకవక్క ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇస్తామని చెబుతూనే మరోవక్క పోడుసాగుదారులపై దౌర్జన్యంగా వ్యవహరిస్తుందని వెంటనే పోడు ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిగా నిమ్మటూరి

సత్తుపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త: ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా నిమ్మటూరి రామకృష్ణ రెండవ సారి ఎన్నికయ్యారు. ఈనెల 2న జరిగిన ఏఐటీయూసీ 16వ మహా సభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సత్తుపల్లి పట్టణానికి చెందిన నిమ్మటూరి రామకృష్ణను ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో



ఏఐటీయూసీ కమిటీ సభ్యులుగా సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కె. బసవయ్య, టి. రామారావు, మహదేవ లక్ష్మీ, వేము రాంబాబు, నాగమణిలను ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: మహిళలను ప్రతిఒక్కరూ గౌరవించాలని, పురుషులతో సమానంగాఎదగనివ్వాలని, బ్రతకనివ్వాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి(ఏజి)లో ఆదివారం రాత్రి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, నేటి సమాజంలో మహిళలపై అత్యాచారాలు, శారీరక, మానసిక వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ సాక్షిగా ప్రతిఒక్కరూ మహిళలను గౌరవిస్తామని, మహిళల భద్రతకు భరోసా కల్పిస్తామని ప్రతిన పూనాలని కోరారు. బ్రతుకునిచ్చే అమ్మ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి, కార్యదర్శి గుడిమెట్ల రజిత, చావా కళావతి, కొంగర ఉషా, భూక్యా విజయ, కొంగర లక్ష్మీకాంతమ్మ, తన్నీరు మంగమ్మ, చిరుమామిళ్ళ శకుంతల, చిరుమామిళ్ళ సునీత, గన్నమనేని విజయ, పోటు నాగమణి, చెరుకూరి నాగులు, కొంగర విమల, దేవబత్తిని అపర్ణ, కొమ్మినేని లీలమ్మ, బుగ్గినేని నాగమణి, దేవబత్తిని సరస్వతి, కొంగర రమ, దేవబత్తిని పుల్లమ్మ, భూక్యా ఉషా, బండారు మేఘన, బండారు సింధు తదితరులు పాల్గొన్నారు.




## అష్ణగుర్తిలో బ్యాడ్మింటన్ పోటీలు



వైరారూరల్,అక్టోబర్03,ప్రభాతవార్త: దసరా పండుగ సందర్భంగా వైరా మండలం అష్ణగుర్తిలో బ్యాడ్మింటన్ పోటీలను వైరా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య ప్రారంభించారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని కొనియాడారు. ఇలాంటి ఆటలాడటం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. ఆటలు మూడు రోజులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇటుకల మురళి, గుమ్మా మహేష్, కందుల ఓంకార్, కొరసాటి సాయి, గుత్తా సాంబ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వరాజ్యం మృతికి మదన్‌లాల్ సంతాపం





వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో సీనియర్ రాజకీయ నాయకులు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు తల్లి, దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు అత్త ధూళిపాళ్ళ స్వరాజ్యం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ వైరా వచ్చి ధూళిపాళ్ళ స్వరాజ్యం భౌతికఖాయం వద్ద పూలమాల వవేసి నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, మాదినేని ప్రసాద్, మేడూరి రామారావు, కారుకొండ బోస్, వల్లెపు రాము, నల్లబోలు వెంకటరెడ్డి, వీరబాబు యాదవ్, నల్లగొండ నాని, నల్లమోతు లక్ష్మీనారాయణ, బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

**సిపిఐ నాయకులు నివాళి**

13వ వార్డులో సీనియర్ రాజకీయ నాయకులు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు తల్లి మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు అత్త ధూళిపాళ్ళ స్వరాజ్యం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు అక్కడికి వెళ్లి ధూళిపాళ్ళ స్వరాజ్యం భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వరాజ్యం కొడుకు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, అల్లుడు కట్టా కృష్ణార్జున్‌రావును వారు పరామర్శించారు.

## సాయి మందిరంలో బతుకమ్మ పోటీలు



వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త: వైరా సాయిబాబా మందిరంలో దసరా ఉత్సవాలు భాగంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు. జాలాది ఉమ రూ.2116లు, పూజిత రూ.1016లు, వెంకటరమణ రూ.516లు, కన్సొలేషన్ బహుమతులు సావిత్రి, మాదినేని నాగరాణిలకు సంగిశెట్టి వెంకటేశ్వర్లు, చింతలూడి వెంకటేశ్వరరావు, నగేష్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ నంబూరి మధు, జిల్లా మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వెంకటేష్, పెనుగొండ ఉపేంద్రరావు, డిసి నూకల ప్రసాదరావు, మాదినేని దుర్గాప్రసాద్, సాయిబాబా మందిర నిర్వాహకులు రాయల నారాయణరావు, లగడపాటి బోస్, మిద్దె సుబ్బారావు, రంగా వాసవి పాల్గొన్నారు.

# ఇల్లెందులో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇల్లెందులపాడు చెరువు సమీపంలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ సమీపంలో బతుకమ్మ ఆటలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడారు. ఎమ్మెల్యే బానోత్









హరిప్రియ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ మున్సిపల్ వార్డుల్లో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జేకే కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు రంగనాథ్, జీఎం ఎం.షాలేమురాజు వేడుకలనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలోని పలు వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మలు తీసుకొచ్చి ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఇల్లెందు పట్టణ పోలీసులు బతుకమ్మ వేడుకల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ నుంచి నిమజ్జనాలు చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకల కోసం ఇల్లెందులపాడు చెరువు సమీపంలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ వద్ద అట్టాహాసంగా ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలు నిర్వహించారు. చెరువుకట్ట, పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలో విద్యుత్తు దీపాలతో అలంకరణ ఆకర్షించింది. ఈ ఏడాది సద్దుల బతుకమ్మకు తరలి వచ్చే వారికి హరిప్రియ ఫౌండేషన్ ద్వారా మంచిగా పేర్చిన బహుమతులకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి రూ.12,500 విలువైన చెవిదిద్దులు (మనోహర్ తివారి), రెండో బహుమతి రూ.5 వేలు (కొక్కు నాగేశ్వరరావు), మూడో బహుమతి రూ.3 వేలు (సుధీర్ తోట్ల)లలు దాతలుగా ఇవ్వనున్నారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా వాటి గెలుపొందిన బతుకమ్మలకు అందించారు.

## కుట్టుమిషన్ అందజేత

వైరా,అక్టోబర్03,ప్రభాతవార్త:



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ గజ్జల కృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా నిరుపేద మహిళ అయిన బత్తుల రమాదేవికి కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వెంకటేష్, జిల్లా సెక్రటరీ నంబూరి మధు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, పెనుగొండ ఉపేందర్, నూకల ప్రసాదరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, నాళ్ళ నాగేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో కామేపల్లిని నిలపడమే లక్ష్యం

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త: అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రగతి పథంలో కామేపల్లి పంచాయతీని నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ అజ్మీరా రాందాసు నాయక్,ఉపసర్పంచ్ అజ్మీరా అర్జున్,పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ స్పష్టం చేశారు.సోమవారం కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ పాలకవర్గ సమావేశంలో వారు ప్రసంగించారు.సమావేశంలో పంచాయితీ పరిధిలోని పలు సమస్యలు,అభివృద్ధి పనులు, ఆదాయ, వ్యయాలపై విస్తృతంగా చర్చించి తగు కార్యచరణ ప్రణాళికను రూపొందించారు.అనంతరం పంచాయితీకి చెందిన షాపుల మొదటి బకాయిలను వసూలు చేశారు.ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మయ్య,కన్నమాల వెంకన్న,కిషన్, అమిరిబోయిన రజిత,అజ్మీరా బుజ్జి,కుమారి,కో ఆప్షన్ మెంబర్ అంతోటిఅచ్చయ్య పాల్గొన్నారు.





# గ్రామాభివృద్ధికి గణేషుల కృషి మరవలేం : జక్కంపూడి





*తల్లాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

నూతనకల్ గ్రామాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పన కోసం సర్పంచ్‌గా గణేషుల నరసింహారావు పడిన తపనను తాను కళ్లారా చూశానని, ఆయన గ్రామానికి చేసిన కృషి మరువలేమని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని నూతనకల్లు గ్రామంలోన గణేషుల నరసింహారావు దిశదిన కార్యక్రమంలో నరసింహా రావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నరసింహారావు కుమారుడు నారాయణరావును , అల్లుడు కేతినేని మాధవరావును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ నరసింహారావు, తాను రాజకీయం రంగంలో ఒకేసారి ప్రవేశించామని గుర్తు చేశారు. తాను బిల్లుపాడు గ్రామాభివృద్ధికి కోసం ,నరసింహారావు నూతనకల్లు గ్రామానికి, దుండేటి వీరారెడ్డి గొల్లగూడెం గ్రామానికి, బుద్ధిసాగర్ గూడూరు గ్రామాభివృద్ధి కోసం అందరం కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో అనేక పనులు మం జూరు చేయించుకున్నామని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో రహదారులు, మంచినీటి సమస్య పరిష్కారానికి బోర్లు తవ్వకం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా, పంట కాల్వల ద్వారా రైతుల పొలాలకు నీరు సరఫరా చేసే విధంగా పనులు చేయించుకున్నామని గుర్తు చేసుకున్నారు. నరసింహారావు హయాంలో గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణాలు, నీటి సరఫరాకు పైపుల ఏర్పాటు, పాఠశాలకు భవనం, పంచాయతీ భవన నిర్మాణం వంటి అనేక పనులు జరిగాయన్నారు. నరసింహారావు ఒక పని చేయాలని నప్రారంభిస్తే అదేపూర్తి అయ్యేవరకు కూడా పట్టుదలతో కృషి చేసేవారని గుర్తు చేసుకున్నారు. ఇటీవల జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పని చేసి చక్కటి ఫలితాలు రాబట్టుకున్నాడన్నారు. నరసింహారావు ఆశయాల కోసం తాము పని చేస్తామని, ఆ కుటుంబాని కి పార్టీ, తాను కూడా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, కె.వి., అనుమోలు బుద్దిసాగర్, కొమ్మినేని విద్యాసాగర్, కొమ్మినేని ప్రభాకర్‌రావు, వేమిశెట్టి నాగన్న, సరికొండ అప్పలరాజు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పాసంగులపాటి లక్ష్మినారాయణ, పోట్రు చిన దర్గయ్య, పోట్రు శ్రీనివాసరావు, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, యంమల వెంకటేశ్వరరెడ్డి, దిరిశాల నరసింహారావు, పగడాల లచ్చిరెడ్డి, కల్యాణపు శ్రీనివాసరావు, నలజాల మధు, గోగుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమోతు పిచ్చయ్య ఆదర్శనీయుడు: పువ్వాడ



*తల్లాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

కమ్యూనిస్టు నాయకుడు పినపాక గ్రామానికి చెందిన నల్లమోతు పిచ్చయ్య నేటి తరానికి ఆదర్శ ప్రాయుడని సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు . సోమవారం పినపాకలో నల్లమోతు పిచ్చయ్య 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పిచ్చయ్య స్థూపం వద్ద పువ్వాడతో సహా భాగం హేమంతరావు, పోటు ప్రసాద్‌తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పిచ్చయ్య తుదికంటూ కమ్యూనిస్టు ఆశయాల కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. పిచ్చయ్య చివర రోజుల్లో ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కమ్యూనిస్టుగానే ఉన్నారని, ఆయన ఎంతోగానే పార్టీ అభివృద్ధికి, రైతాంగ సమస్యలపైఅలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. గిరిప్రసాద్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన పిచ్చయ్య మధిర తాలూకా కార్యదర్శిగా పనిచేశారన్నారు.అప్పట్లో పేదల కోసం కమ్యూనిస్టులు పని చేశారని, ఇప్పుడు అనేక సమస్యలను కమ్యూనిస్టులే ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు, దేశంపట్ల గౌరవం, నిబద్ధత,దేశభక్తి కలిగి ఉన్నది కమ్యూనిస్టులేనన్నారు. ఓట్ల , సీట్ల కోసం కాకుండా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహిస్తున్నారని, వారికి ప్రజలు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం,శ్రావణ్‌కుమార్, తాటి వెంకటేశ్వరావు, కె.గోవిందరావు, యర్రా బాబు, దొండపాటి రమేష్, నల్లమోతు నరసింహారావు, జాన్‌ఖాన్, తమ్మారపు వెంకటేశ్వరరావు, రామశెట్టి వెంకటేశ్వరరావు, నరసింహారావు, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# దళిత పాత్రికేయులను దళితబంధును లబ్దిదారుల జాబితాలో చేర్చండి



*కల్లూరు,అక్టోబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో ఎన్నో ఏళ్ళుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ఆర్థికంగా వెనుకబడిన దళిత విలేకర్లందరికి దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ కల్లూరు మండల దళిత విలేకరుల సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సోమవారం కల్లూరు పట్టణంలో దళిత విలేకర్ల సంక్షేమ సంఘం కమిటి సభ్యులు సమావేశమై కల్లూరు మండలంలో అతి త్వరలోనే ప్రభుత్వం మంజూరు చేయనున్న దళితబంధు లబ్దిదారుల జాబితాలో కల్లూరు మండలంలో పనిచేస్తున్న 19 మంది దళిత విలేకర్లను లబ్దిదారులు చేర్చి వారందరికి దళితబంధు పథకం అమలుచేయాలని తీర్మానించారు. ఈ మేరకు గత మూడు రోజుల క్రితం కల్లూరు మండల పర్యటనకు వచ్చిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత విలేకర్ల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు యంగల సురేష్, ఉబ్బన చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలను అసెంబ్లి సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యలను పరిష్కరించే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే సండ్ర అని అన్నారు. కల్లూరు మండలంలో పనిచేసే దళిత విలేకర్లకు దళితబంధు పథకాన్ని కూడా అమలుచేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకోవాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వారణాసి బాలరాజు, వేము రాంబాబు, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, కోట పుల్లయ్య, జానపాటి రాజు, వేణు, ఆదూరి ప్రభాకర్, నల్లగట్ల గురవయ్య, పరిగడుపు బాబురావు, సింగిసాల కోటిరత్నం, దామాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవీ అవతారంలో అమ్మవారు

*కల్లూరు,అక్టోబర్ 03, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పుల్లయ్య బంజర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతీ దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామానికి చెందిన ఉప్పు విజయలక్ష్మి అమ్మవారిని సుందరంగా అలంకరించారు. గ్రామానికి చెందిన బందెల సత్య మాణిక్యాలరావు, రామతులశి దంపతులు, కటికి నరసింహారావు, మౌలిక దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 101 చీరలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, ఎంపిటిసి బుర్రి భవాని, గ్రామస్థులు పెద్దబోయిన మల్లేశ్వరరావు, పెద్దబోయిన నారాయణరావు, గంగవరపు రాంబాబు, బోబోలు అప్పారావు, కాకిత రామారావు, బందెల భాస్కర్ సత్య, బుర్రి నరసింహారావు, సాయిన్ని రామారావు, బుర్రి వెంకటరామయ్య, బుర్రి కృష్ణయ్య, బందెల రాధాకృష్ణమూర్తి, పాల్గొన్నారు.




## విఆర్ఎలకు నిత్యావసరాలు పంపిణీ



*తల్లాడ, అక్టోబరు 3 ప్రభాతవార్త :*

మండలంలో గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఎలకు సోమవారం దాతలు అందచేసిన నిత్యావసరాలను తహశీల్దార్ ఘంటా శ్రీలక్ష్మి, డిటిఓ, ఆర్ఐలు విఆర్ఎలకు అందచేశారు.

## సీపీఐ జాతీయ మహాసభల పోస్టర్ విడుదల



*పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త*

సీపీఐ జాతీయ మహాసభలు ఈ నెల 14వ తేదీనుండి 18వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న నేపథ్యంలో మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామంలో మహాసభల పోస్టర్లను సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనుబల్లి సొసైటి డైరెక్టర్ పద్దం జోగయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ మహాసభలు జరుగుతున్నాయని చాలా కాలం తరువాత తెలుగు రాష్ట్రాల్లో పార్టీ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభల జయప్రదం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో 14వ తేదీ విజయవాడ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పద్దం పెద నగేష్, గట్టుగూడెం శాఖ కార్యదర్శి పైదా కిరణ్, గిరిజన సమాఖ్య నాయకులు సరియం నాగేశ్వరరావు, పైద రామకృష్ణ, ఎట్టి ఆదినారాయణ, పైదా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులుగా రాంబాబు

*కల్లూరు,అక్టోబర్ 03, ప్రభాతవార్త*



ఏఐటీయూసి ఖమ్మం జిల్లా 22వ మహాసభ ఆదివారం నేలకొండపల్లిలో జరిగింది. ఈ మహాసభల్లో కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వేము రాంబాబును జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు తెలిపారు. కల్లూరు మండలంలో అనేక ప్రజాసంఘాలను నిర్మించి ఏఐటీయూసి బలోపేతానికి నిరంతరం పనిచేస్తున్న వేము రాంబాబును ఎన్నుకోవడం పట్ల కల్లూరు మండలంలోని వివిధ వర్గాల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేము రాంబాబు మాట్లాడుతూ జిల్లా కమిటి నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కల్లూరు ప్రాంతంలో కార్మిక వర్గ సమస్యలపై శక్తిని లేకుండా పోరాటం నిర్వహి స్తామని రాంబాబు తెలిపారు.

## సింగరేణిలో మహా అన్నదానం

*సత్తుపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:*

జేవీఆర్ ఓసీ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గాభవానీ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి రోజుకు ఒక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జేవీఆర్, కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావులు ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ దంపతులకు స్వాగతం పలికారు. ఓసీలలో ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసే విధంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. జీఎం దంపతులను సన్మానించారు. ఓసీ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు.

# కొక్కిరేణిలో వెయ్యి మందికి అన్నదానం





**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గ్రామంలో ఎంతో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. గ్రామంలోని రామాలయం ఆవరణలో అలంకరించిన మండపాల్లో అమ్మవారిని ప్రతిష్టించి గ్రామస్తులు 9రోజుల పాటు భక్తి శ్రద్దలతో వేద పండితులు పూజలు నిర్వహిస్తారు. భక్తులు ప్రతి ఏటా అమ్మవారిని ప్రతిష్టించి గ్రామంలో ఉన్న ప్రజలు నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమానికి ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తిరుమలాయపాలెం పీఎసిఎస్ ఛైర్మన్ చావా వేణ/గోపాలకృష్ణ అన్నదాన కార్యక్రమానికి సుమారు రూ. 50వేలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో దేవి అమ్మవారికి 9రోజుల పాటు ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బతుకమ్మ వేడుకలను అమ్మవారి ముందు ప్రతిరోజు గ్రామ మహిళలు తీరక పూలతో బతుకమ్మను అలంకరించి ఉత్సవాలు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఉత్సవాలు మహిళలు జరుపుకుంటారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒకనకరు అందించడంలో స్దానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు ఆద్వర్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కొక్కిరేణి గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు రైతులు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆమ్మవారి వేడుకున్నట్లు ఆయన తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని చావా వేణుగోపాలకృష్ణ, ఎస్సై వరాల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గంట నిర్మల, కృష్ణ, మాజీ జడ్పీటీసీ యలకొండ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు చావా వెంకట్రావు, మన్నెపల్లి జనార్ధన్‌రావు, టీఆర్ఎస్ యువజన నాయకులు చావా రాజేష్, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, స్దానిక రేషన్ డీలర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రకృతి ప్రసాదించే పూలను తెలంగాణ ఆడపడుచులు పూజించే అతి పెద్ద పండుగగా ఆయన అభివర్ణించారు. సోమవారం రాత్రి నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన మెగా బతుకమ్మ సంబరం వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఆడపడుచులతో కల్సి ఆయన ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బోయినపల్లి శ్రీను, కొమరబోయిన పరుశురాం, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, సోమనబోయిన వెంకన్న, చెరకు రంగయ్య, మెట్టెల నాగేశ్వరరావు, మామిడి సుభద్ర, దేశబోయిన బుచ్చయ్య, అనంతు సత్యనారాయణ, మేకల శ్రీను, పయిడిమర్రి అజయ్, కాసాని సతీష్, రాచకొండ అయ్యప్ప, ఉన్నం వెంకటేశ్వర్లు, యాకూబ్,రాంబాబు, నాగరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

## కన్నుల పండుగ సద్దుల బతుకమ్మ



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఎంతో ఘనంగా కోలాహలంగా అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని మహిళలు ఎంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించు కుంటారు. గ్రామ పంచాయితీ ఆద్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలకు సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు దగ్గరుండి ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చోడు గ్రామ పంచాయితీ సర్పంచ్ రామ సహాయం హరితరెడ్డి, అరవిందరెడ్డి మాట్లాడుతూ....మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అని పండుగను ప్రతి సంవత్సరం గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారని ఆమె అన్నారు. గ్రామంలోని మహిళలంతా ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మలను ఒక దగ్గరకు తీసుకొచ్చి ఆటపాటలతో బతుకమ్మను దగ్గర్లో ఉనవన చెరువులో వదిలి తమ మొక్కులను కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం, అరవిందరెడ్డి,టీఆర్ఎస్ మండల అద్యక్షుడు భాషబోయిన శైలజ వీరన్న, టీఆర్ఎస్ మండల మహిళా అద్యక్షురాలు కేశరాజ్, శ్రీలత, శ్రీనివాస్, సర్పంచులు పోలేపంగు సంజీవయ్య, బోడపట్ల సునీత, నర్సయ్య, వంచర్ల అలివేలు,మంగమ్మ, సత్యనారాయణరెడ్డి, గంట నిర్మల, కృష్ణ, బండ్ల విజయ, సురేష్, వీరబోయిన మౌనిక, శ్రీనివాస్, పీఎసీఎస్ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు,గ్రామ శాఖ అద్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం గ్రామంలో అన్నదానం





**కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ,దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంను డీసీసీబీ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.కొమ్మినేపల్లి బొడ్రాయి సెంటర్‌లో,వివిధ మండపాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదానం ప్రారంభించారు. బండి ఉపేందర్, ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.కుల,మతాలకు అతీతంగా అన్నదానం చేయటం ఒక మహా యజ్ఞం లాంటిదని అభివర్ణించారు.ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్ దరావత్ లాలునాయక్, ముస్లీం మైనార్టీ నాయకులు షేక్ రబ్బాని పాషా, డేరంగుల తిరుపయ్య, బండి లక్ష్మీనర్స్, చల్లా సులేమాన్, చల్లా నరేష్, బోనపల్లి మల్లయ్య, పల్లె ఉపేందర్,బండారి సతీష్, దంతాల ఉప్పలి, చల్లా రమేష్, మేకపోతుల నరేష్, టీఆర్ఎస్ మండల యువజన నాయకులు మేకల లక్ష్మీనారాయణ, మత్స్యశాఖ సభ్యులు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు మల్లిబాబు యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.




## హాస్పిటల్ సమస్యల పరిష్కారానికి సిపిఎం ధర్నా



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నెలకొన్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం స్దానిక హస్పిటల్ ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. పిహెచ్‌సిని, సిహెచ్‌సిగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి ఏళ్ళు గడుస్తున్నా హస్పిటల్‌లో అవసరమైన వైద్యులను, వైద్య సిబ్బందిని నియామకం చేయక పోవడం పట్ల ఆంధోళన వ్యక్తం చేసారు. హస్పిటల్ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆంధోళన చేస్తామని చెప్పారు. అనంతరం హస్పిటల్ సమస్యల పై సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు రచ్చా నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, సిరికొండ ఉమామహేశ్వరీ, కట్టెకోల వెంకన్న, నర్సయ్య, నవీన్, కొండలరావు, బండి రామ్మూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణాల మాఫీ ఏకకాలంలో చేయాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

రైతులకు ఏకకాలంలో ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. రైతులకు ఇచ్చిన హమీలను టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పంట పొలాలలో రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్‌లు చోరీ అవుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ మోటార్‌ల చోరీల నివారణ కోసం పోలీసులు గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోకట్టెకోల వెంకన్న. ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చా నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, సిరికొండ ఉమామహేశ్వరీ, కట్టెకోల వెంకన్న, నర్సయ్య, నవీన్, కొండలరావు, బండి రామ్మూర్తి, అప్పారావు పాల్గొన్నారు.

## బీరోల్లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**తిరుమలాయపాలెం,అక్టోబర్ 3, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బీరోలు గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో బత్తిని రమే అమ్మవారి విగ్రహాన్ని విరాళంగా అందించగా గ్రామంలోని కమిటీ సభ్యులు అలంకరించిన మండపంలో అమ్మవారిని ప్రతిష్టించి శక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. విగ్రహదాత బత్తిని రమేష్, సరిత దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. బత్తిని రమేష్ మాట్లాడుతూ.. ప్రజలపై మహిళలపై,రైతులపై అమ్మవారి దీవెనలు ఉండా లని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంప దలతో ఉండాలనికోరారు. ప్రజలకు ఏలాంటి అనారోగ్యాలకు గురికాకుండా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని పట్టాభి మిల్లు శ్రీను, బత్తిని రమేష్ ,నాయిని శ్రీరాములు, పొదిల కరుణాకర్ పాల్గొన్నారు.

# ఆనందోత్సవంతో సద్దుల సంబురాలు

**పూలను పూజించే పండుగ**

**తెలంగాణకు మాత్రమే సొంతం**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే**

**రేగా కాంతారావు**





*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్3:*

మణుగూరు మండలంలో అత్యంత ఆనందోత్సాహం నడుమ సద్దుల బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న చెరువులో బతుమ్మల నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు మున్సిపాలిటీతోపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో మహిళలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా కొత్త వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకుని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒక్క దగ్గర పెట్టి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. అత్యంత ఉత్సాహంగా సద్దుల సంబురాలు జరుపుకున్నారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను పక్కనే ఉన్న చెరువులు, కుంటలు, వాగులో వదిలి పెట్టారు. అనంతరం ఒకరికి ఒకరు తులసి ఆకులు, వక్కలు, సత్తుపిండి, బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చిపుచ్చుకున్నారు. మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో సద్దుల బతుకమ్మ సంబురాల్లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ప్రకృతిని ప్రేమించి పూలను పూజించే పండుగ తెలంగాణకు మాత్రమే సొంతమనని, సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ ఆడపడుచులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఏరియా సింగరేణి అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల్లో, పట్టణంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ఘన సన్మానం

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణపై జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల రాష్ట్ర రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు అన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను సోమవారం హైదరాబాద్‌లోని వారివారి నివాసాల్లో సన్మానించారు. శాలువ కప్పి అభినందించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సేవలతో పాటు ప్రభుత్వ లక్ష్యాన్ని తూచా తప్పక పాటిస్తున్న జిల్లా ప్రజలను మంత్రులు అభినందించారు. మన జిల్లా కీర్తి ప్రతిష్టలు జాతీయ స్థాయికి చేర్చి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, పీఆర్ డైరెక్టర్ హనుమంతరావు, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ రేవతి, ఖాదర్‌లు పాల్గొన్నారు.



# చెడుపై మంచి గెలుపునకు ప్రతీక విజయదశమి

**- బతుకమ్మ వేడుకల్లో**

**కలెక్టర్ దంపతులు**

*కొత్తగూడెం, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*





విజయదశమి అన్నది చెడుమీద మంచి గెలుపుకి ప్రతీక అని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ దంపతులు పాల్గొని బతుకమ్మ ఆడారు. తెలంగాణలో దసరా పండుగ చాలా ప్రతిష్టాత్మక పండుగ అని, బొడ్డెమ్మతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి చిన్నా పెద్దా తేడా లేకుండా ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నామని అన్నారు. చివరిదైన సద్దుల బతుకమ్మను నేడు జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సతీమణి మాధవి, జెడ్పీ సీఈవో విద్యాలత, డీడబ్ల్యూవో వరలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, ఉద్యాన అదికారి మరియన్న, పీఆర్ ఈఈ సుధాకర్, మైనింగ్ ఏడీ జయసింగ్, ఆర్డీవో స్వర్ణలత, కలెక్టరేట్ ఏవో గన్యా, తహసీల్దార్లు భగవాన్‌రెడ్డి, కృష్ణప్రసాద్, నాగరాజు, రామకృష్ణ, కృష్ణవేణి, భద్రాకళి, హైందవి, శారద పాల్గొన్నారు.

# విజయవంతంగా

# బతుకమ్మ పండుగ

**-బాధ్యతాయుతంగా అధికారుల పనితీరు భేష్**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయడంలో అధికారుల పనితీరు అద్భుతమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం తన చాంబర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తహసిల్దారులు, ఐటిడిఏ కార్యాలయ సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే బతుకమ్మ, దసరా పండుగలు చాలా పవిత్రమైన పండుగలని ఆ పండుగలను ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దారులకు, ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఈఎస్ఏ జిల్లా అధ్యక్షులు భగవాన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శులు, ఐటిడిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొల్లు పద్మ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**- సద్దుల సంబురంలో పాల్గొన్న మహిళలు**

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 3 - ప్రభాతవార్త:*



జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తొమ్మిది రోజుల పాటు కాలనీలో మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సీఎం కేసీఆర్ అందించిన బతుకమ్మ చీరెలు కట్టుకొని తనదైన శైలిలో మహిళలందరిని ఒక చోటకు చేర్చి బతుకమ్మ వేడుకలను జరిపించారు. చివరిరోజు కావడంతో మహిళలు ఆడిపాడి సందడి చేశారు. మొర్రేడువాగు ఒడ్డున ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్ద ఆడిపాడి సందడి చేశారు. కలెక్టరేట్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# అన్ని విధాలుగా ఆదుకుంటా

**ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్3:*



మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)కు బొగ్గు రవాణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయి నిర్వాసితులను అన్ని విధాలు గా ఆదుకుంటామని ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 33 మంది రైతులకు నగదు చెక్కులు, మరో 22 మంది రైతులకు స్వయం ఉపాధి కోసం అదనంగా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మరో రూ.1లక్ష చొప్పున అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీటీపీఎస్‌కు బొగ్గు రవాణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న రైల్వేలైన్ నిర్మాణం వలన భూములు కోల్పోయి రైతులు నిర్వాసితులుగా మారారని వారికి ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారం చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు కేటాయిస్తామన్నారు. జేసీ కర్నాటి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, పాల్గొన్నారు.